# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక





**Visit TFAS Home Page http://www.tfas.net May – June 2007**



**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Satya Nemana**
**32 Orchard Avenue West**
**Holmdel, NJ 07733**


[redacted]

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick,
NJ 08901

**Return Service Requested**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 24 సంచిక : 3

మే - జూన్ 2007



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

ఇది మే, జూన్ ప్రతిక. అంటే mothers day, fathers day celebrations జరిగాయి. ఈసందర్భంగా తల్లులకి, తండ్రులకి, వాళ్ళ పిల్లలను చూసుకునేందుకు సహాయపడే అమ్మమ్మలు, బామ్మలు, తాతలకు కూడా మా శుభా కాంక్షలు.

ఈదేశానికి వచ్చిన కొత్తలో ఇక్కడి వాళ్ళతో అనేవాళ్ళం -- మీరు సంవత్సరంలో ఒక్క రోజే తల్లినిగాని, తండ్రినిగాని తలుచుకుంటారు; మా దేశంలో మేము వాళ్ళని ఎన్నో సార్లు తలుచుకుంటాం సంవత్సరంలో -- అని. కాని మనలో చాల మంది తల్లిదండ్రులని ఇండియాలో వదలి వచ్చేశాం ఇక్కడికి. ఏడాదికో, కొన్నేళ్ళకో వెళ్ళి చూస్తాం వారిని. వారి అవసరాలకి పుష్కలంగా డబ్బు ఇస్తాం కాని వారి ధైనందిక బౌతిక అవసరాలకి మనం ఉండము. వాళ్ళు కూడా ఒకటి, రెండు సార్లు ఇక్కడికి వచ్చి మన జీవితాలని చూసి ముచ్చటపడినా తరువాత అమెరికా రానంటారు. వారు ఇండియాలోని పిల్లలను, బంధు, మిత్రులను విడిచి ఇక్కడ 'A' class prison లో ఉండనంటారు. ఈయిబ్బంది కలిగించే విషయం గురించి రాయడం మొదలుపెట్టాను గాని తీర్చడానికి అందరికీనచ్చే సలహాలు నా దగ్గర లేవు.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President/Essay Contest | 5 |
| Learning Telugu – Akkaraju Sarma | 7 |
| మెఱుపులు -- వేమూరి వేంకట రామనాధం | 9 |
| పోషించాలి-భాషించాలి -- పి.బి. శ్రీనివాస్ | 15 |
| పి.బి.ఎస్. -- చంద్రుపట్ల తిరుపతి రెడ్డి | 15 |
| ధ్వని - వసంతబాల మోహన్‌దాస్ | 16 |
| గరికపూవు -భమిడిపాటి కామేశ్వరి | 16 |
| గురజాడ అప్పారావు గారి ... N.S.N. Murty | 17 |
| సెల్ - మేడిచర్ల వేంకట రామశేషు | 21 |
| నామకరణము - మార్తి రామకృష్ణశాస్త్రి | 22 |
| I See my Mother... - S.V. Ramarao | 25 |
| పుస్తకావిష్కరణ - భారతి భావరాజు | 26 |
| 'ఏడ్' పెళ్ళికి - సుదర్శన్ రాజ్ | 28 |
| సరసకామేశం - సాయిలక్ష్మి | 34 |


**ముఖచిత్రం:**

**మాతృమమత - భమిడిపాటి కామేశ్వరి**

Mar-Apr 2007 తెలుగుజ్యోతిలో మనం కూడా తెలుగు జ్యోతిని web magazine గా మార్చాలా అని అడిగిన ప్రశ్నకు కనపడిన కొద్దిమంది సభ్యులు 'no way' అని సమాధానం చెప్పారు. మీరేమంటారు? Please email your preference to Bhavaraju@optonline.net: Prefer a hard copy; Prefer web magazine; Neutral.

**-- భావరాజుమూర్తి**

See page 5 for advertisement donations.
The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

# Booming Investments!!

# Hyderabad Properties!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA,** has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.
2. Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.
3. The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.*
4. Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.

## Invest in Hyderabad and get Profited !!!

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

**Correspond:**
**buy_sell@lakshmirealtors.com**

**Lakshmi Realtors**

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
**Tel:** 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
**Tel:** 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website: www.lakshmirealtors.com**

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com



# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**
**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

## From the President......

వేసవి వస్తోంది. స్కూళ్ళకి సెలవులు. బంధు మిత్రులతో ప్రయాణాలు, పెళ్ళిళ్ళు, హైస్కూలు, కాలేజీ Graduation ceremonies - సమితి సభ్యులకి హడావిడి మాములే. కొంతమంది సభ్యులు హిమాలయాలలోని కైలాసపర్వతం, మానసరోవరాలని పర్యటిస్తున్నారు. అందరికి అభివందనలు. యాత్రలనుంచి తిరిగి వచ్చాక ప్రయాణానుభవాలు తెలుగుజ్యోతి ద్వారా మాకు అందచేస్తారని ఎదురుచూస్తున్నాము.

చిన్నప్పుడు వేసవి అంటే అమ్మలు, అత్తలు ఊరగాయలు పెట్టడము అనే మహాయజ్ఞం ఉండేది. ఇందులో అమ్మమ్మ మామ్మల పాత్ర, పెత్తనం మరిచిపోలేము. దేశకాలపరిస్తుతలకు సద్దుకుపోతున్న మనం అమెరికాలో స్థానికంగా దొరికిన వస్తువలతో చేసిన కొత్త రుచుల ఊరగాయలకి అలవాటుపడుతున్నాము.

ఏప్రిల్ 14న ఉగాది కార్యక్రమం చాలా బాగా నిర్వహించిన ఉపాధ్యక్షురాలు సునీతగారికి నా ధన్యవాదాలు. పాటలు, నృత్యాలు, నాటకం, విందు భోజనం వచ్చిన 400 పైచిలుకు ప్రేక్షకులను అలరించాయి. రిమోట్ మైక్రోఫోనులు ఆశించిన విధంగా పనిచెయ్యక నాటకానికి కొంచం ఆలస్యమైంది. మా క్షమార్పణలు.

ఏప్రిల్ 22న ప్రముఖ నేపధ్యగాయకుడు, కవి, బహుభాషాప్రవీణుడు పి.బి. శ్రీనివాస్ గారికి సన్మానం చేశాము. ఆయన ప్రసంగంలో తన జీవితానుభవాలు, పాటలు, రచనలతో సభకి వచ్చినవారందరకీ, మరవలేనితియ్యని జ్ఞాపకాలు సృష్టించారు. మనకి ఈఅవకాశం కల్పించిన అజో-విభోసంస్థవారికి నాకృతజ్ఞతలు. సభకి అధ్యక్షత వహించిన శ్రీమతి జననికృష్ణగారికి నాధన్యవాదాలు.

మే 6న ఏ.వి.ఎస్, గుండు హనుమంత రావు, హరికృష్ణగారల హాస్యరసభరితమైన స్వరానుకరణ, చమత్కార సంభాషణా కార్యక్రమం ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. సహాయపడ్డ దాము గారికి నాధన్యవాదాలు.

**ఆగస్టు 5న సమితి వార్షిక పిక్నిక్ మెర్సర్ కౌంటీ పార్క్‌లో జరుగుతుంది.** వివరాలు త్వరలో ఇ-మైల్ ద్వారా పంపుతాము. వెబ్‌సైట్ లోకూడా పెడతాము. పెద్ద సంఖ్యలో వచ్చిపాల్గొనండి. అందరికీ చెప్పండి. దీపావళి కార్యక్రమం నవంబరు రెండవ వారంలో ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాము. మీ సలహాలు పంపండి.

జూలై నెల మొదటివారంలో వాషింగ్టన్ డి.సి. లో తానాసభలకి పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళి కొత్త దోస్తీలను కలపండి.

- **రామకృష్ణ ఏలేశ్వరపు**

### ESSAY CONTEST

Telugu Fine Arts Society is pleased to honor the memory of Dr Yellapragada Subbarow with an essay writing contest for high school students.

(Learn about Dr Subbarow's life and his medical research at http://medind.nic.in/jac/t01/i1/jact01i1p96.pdf)

**First Prize: $500; Second Prize: $300; Third Prize: $200**

*" The introduction and advances of modern western medicine and pharmaceuticals in the developing world are a threat to traditional medicine"*

The essayists can choose to either argue for or against the statement in their essays.

Rules of the contest: (Please connect to http://www.tfas.net for additional information)

1. Contestants should be attending high school (9th through 12th grades) at a US or Canadian school. Citizenship and immigration status of the student or his/her parents is not a factor in determining eligibility. Both or one of the parents/guardians should be able to speak and write Telugu.

2. One of the objectives of TFAS is to foster a sense of community among the Telugus. If the child's parents are members of a Telugu cultural or social organization in their city or state, they are encouraged to have that organization endorse the child's participation through an independent e-mail to the president@tfas.net. Such endorsement does not, however, influence the outcome of the contest.

3. The essay should be between 600 to 900 words long. While research is encouraged and all sources have to be acknowledged (as in a typical high school essay) the essay should represent original thinking and arguments by the writer. Large passages and verbatim quotations from published material will not receive credit.

4. **The essays have to be submitted as word documents through e-mail to essaycontest@tfas.net by September 30, 2007.** Late entries will not be considered. Do not embed any other objects such as pictures, spreadsheets etc., in the essay.

A short bio-data of the contestant should be sent along with the essay.

5. The names of the winners will be announced by October 31, 2007. Decision of the judges will be final. All participants will be notified by e-mail of the decision. The details of the winners and copies of their essays may be released for publication in the print media, and to TV and Internet publications. By entering this contest, the participants consent to such use of their work and release of personal information to the media.

6. Prizes will be awarded to the winners at the TFAS Deepavali celebration in the second or third week of November 2007 in New Jersey. Those winners who cannot attend in person will be sent prize money by check through mail.


Annual Advertisement Rates:

Half page inside: $200 (one issue: $50)

Half page inside ad and sponsor half page for articles): $300

Full page inside: $400 (one issue: $100)

Full page inside front or back cover: $500

Full page outside back cover: $600

Sponsorship without advertisement:

Full page per year: $200; Full magazine per issue: $600


Thanks for sponsoring full page for a year in Telugu Jyothi with a contribution of $200:

- ✓ Radha Narumanchi in honor Carnatic musicians.
- ✓ Vaidehi Sasidhar in memory of her grandmother Chepuru Saraswati Devi.
- ✓ Bharati Bhavaraju in memory of her parents Turaga Ramarao and Lalita.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

**PROGRESSIVE REALTY PARTNERSHIP**

**Dr. H. S. Gopalaswamy**
33 King Arthur Ct., New City, NY 10956
Phone: (845) 708-0011

**Mr. Venkaiah Dama**
143-02 45th Ave. Flushing, NY 11355
Phone: (718) 886-1034

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

## Learning Telugu is supposed to be Fun: A Response!

An interesting point was made in a brief note on the subject. Author of the piece not identified! Given this backdrop, here are some items to reflect on language and acquisition of skills in later years. It is long known in linguistic research, that, when language exposures takes place in early years of life, the retention is longer and does not die out. In languages, cognate ones, i.e. those that are closely related like Dravidian languages (Tamil, Telugu, Kannada, etc) have more structural similarities than Devnagari languages (like Hindi, Punjabi, etc). Linguistic research studies done, time and again has shown, where youngsters are exposed to two different language archetype like Dravidian and Devnagari, in early years do not develop language conflicts as they grow up becoming equally fluent in both. The research findings are solid in this area. In the Telugu Jyothi article, it is not the spouse is cruel to son in this vignette but is probably attempting to get the youngster to learn Telugu. Look at adult members, say from TFAS in USA! Many are fluent in Telugu and English! And some other languages too! Have you ever looked at English as a language? It is considered an awful language. In fact it is called a bastard language. Why so? It borrows from every language it had contact with and borrows its idiom! Take Catamaran… source: Tamil – Kattumaram, a boat lashed with logs. Look a Kumbakonam, just want does that mean? I will encourage you to look at a Webster's dictionary or similar to get the drift. Then we all see many a Chinese and Vietnamese adults struggling hard to learn the English language. It is very hard for them. Just why? Many of the world's languages are very logical and thus the illogical English makes them struggle with the words, grammar, etc. Just why in English, Ox is singular and Oxes is wrong but Oxen is correct! While taking the example of a Cat with Cats being its plural expression! Thus, the point is it is far better to acquire language skills early in life than later. One will be richer in the long run.

-- Akkaraju Sarma, MD.
(Fluent in Telugu and Tamil. OK with Hindi. Spanish. Learnt later in Graduate School. Working Knowledge: German (retained some) and French (lost most): having learnt last two in college.)

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

# మెఱుపులు: మహాభారతములో పాత్ర చిత్రణ

– వేమూరి వేంకట రామనాథం

మహాభారతము ఎన్నో దృక్కోణాలనుండి అత్యుత్తమ కావ్యంగా ప్రజ పరిగణిస్తున్న విషయం సర్వవిదితమైనదే. ఆమహా గ్రంథం మీద ఎన్ని విమర్శక రచనలు వచ్చినాయో. ఇటీవల నేను వ్రాసిన "మహాభారత సమీక్షా వ్యాసములు" ఒకటి. ఇది తెలుగు విశ్వవిద్యాలయం వారు ప్రచురించారు. వాటిలో దీర్ఘంగా, ప్రత్యేకంగా స్పృశించని ఒకవిషయం తీసికొని ఈ వ్యాసం వ్రాస్తున్నాను: భారతకర్త యొక్క అనితర పాత్రచిత్రణ కౌశల్యం గుఱించి. ఇంతకు ముందు నేను వ్రాసిన కొన్ని "తెలుగు జ్యోతి మెఱుపుల"లో ఈ అంశం మీద సూటిగా కేంద్రీకరించ లేదు. కాని కథా వస్తువు ఒకటే కనుక నా వెనుకటి వ్యాసాలను గుఱుతు చేసే వాక్యాలు ఇక్కడ కొంతగా తోచ వచ్చును. కాని విమర్శ కోణం భిన్నం అని మనవి చేస్తున్నాను.

రచన మానవ జీవిత ప్రతిబింబంగా ఉంటే దాని ఉద్ధతి విస్తృతంగా ఉంటుంది. కల్పిత కథలలో ఈ సూత్రం పాటించటం కొంత సులభం, ఏలనంటే, వలసిన విధంగా కథను మలుపు త్రిప్ప వచ్చును. కాని "ఇది వెనుక జరిగినది" అన్న దృక్పథం చదువరిలో పెంపొందించ దలచిన కావ్య కల్పనలో - జరిగినది చెప్పటంలో తగు జాగ్రత్త వహిస్తే దానిలో వాస్తవికత అత్యధికంగా ఉన్నట్లు పాఠకునకు తోస్తుంది. ఆ రచనకు సాంఘికస్పృహ మిక్కుటంగా ఉన్నట్లు తెల్ల మవుతుంది.

ఈవ్యాసంలో నేను కేంద్రీకరించినది ఒకటే అంశం మీద. దాదాపు ప్రతి మానవునిలోను మంచి అనిపించేవి, అంతగా మంచి వనిపించనవి - బహుశః సూటిగా చెడ్డ వనిపించేవి - గుణాలు, దృక్పథాలు ఉంటాయి. వాటి కారణంగా వారు చేసే పనులు కూడ ఏదో ఒక తెగకు - మంచి, చెడు, మధ్య రకం - చెందుతాయి. ఈ వాస్తవిక మానవ ప్రవృత్తులను గ్రంథస్థం చేయటంలో కవి ఆయా పాత్రలను చిత్రించటంలో చూపే చాకచక్యం బట్టి ఆ పాత్రలయెడ పాఠకునకు అభిప్రాయం ఏర్పడుతుంది. వారి కృత్యాలు కారణవంతములా, వారి దృక్పథం తార్కికంగా సవ్యమయినదా, అన్న ప్రశ్నలకు కొంత సమాధానం ఆయావ్యక్తుల పాత్ర చిత్రణం ఎలా నిర్వహింప బడింది అన్న ప్రశ్న మీద చాల వఱకు ఆధారపడి యుంటుంది. ఒక వ్యక్తి యొనర్చిన కార్యం ప్రశ్నాస్ఫోరకం అయినప్పుడు, ఆవ్యక్తి యొక్క ఆలోచనా వ్యూహం వాని కార్యనిర్వహణక్రమం చిత్రింపబడే విధానానికి చాల ప్రాముఖ్యం ఉంటుంది. ఇది కవి చేతిలోని పని. ఇది నిర్వహింప బడిన తీరును బట్టి ఆపాత్ర మీద చదువరికి సానుభూతి, గౌరవం, లేదా నిర్దాక్షిణ్యం ఏర్పడుతాయి.

ఈ ఉద్దేశ్యంతో వ్రాసిన యీ వ్యాసంలో తొలిదొల్తగా గ్రుడ్డి మహారాజు ధృతరాష్ట్రుని పాత్రను గుఱించి చర్చించుదాం. అతడు చాల మేధావి, మెత్తని హృదయంగల వాడు కూడ. తరుణం మించకుండా మొదటి జూదం చివర ధర్మరాజుకు వాని రాజ్యం, పణంగా ఒడ్డిన మిగతవన్నీ తిరిగి యిప్పించి వారిని ఇంటికి పంపాడు. వారు అడవులలో తిరుగుతున్న సంకటంలో వారి తల్లి కుంతిని తన రాజగృహంలో క్షేమంగా నివసించే వసతి కూర్చాడు. కృష్ణుడు విశ్వరూప సందర్శనం ప్రాప్తించ జేసినప్పుడు తనకు చూపు ప్రసాదించాడు. ఆదర్శనం కాగానే, ఇక మిగతవి నేను చూడను, తిరిగి నాకు అంధత్వం కలిగించుమని వేడుకొన్న జ్ఞాని. ఇంతటి ప్రతిభావంతునికి ఒక లోభత్వం ఉంది - పుత్రుడు దుర్యోధనుని మీద (మిగత పిల్లలమీద) అనిర్వాచ్యవాత్సల్యం, వారి దుష్కర్మలను సహించే గ్రుడ్డితనం పెంపొందించింది ఆ పుత్ర ప్రేమ. మధ్య మధ్య వాని దుష్కార్యాలకు తిరుగు కలిపించాడు, తనకున్న సార్వభౌమ్య - అధికారం మూలంగా. కాని ప్రాథమికంగా వాని అంగట అదుపగల శక్తిని ఫలవంతంగా ప్రదర్శించలేక పోయినాడు. తన పుత్రవ్యామోహం, భీముని యెడగల వైషమ్యం ఎంతవఱకు పోయినవంటే, చివరకు భీముని తన ఒడిలో కూర్చుండబెట్టుకుని తన అమేయబలంతో వానిని నలిపివేయ జూచాడు! ఇలాంటి వైరుధ్యాలకు లోనయిన మనస్తత్వం గల ధృతరాష్ట్రుని పాత్ర భారత కర్తలు ఎంత నైపుణ్యంతో తీర్చి దిద్దారో!

రచయితకు ఇదొక కత్తి మీద సాము వంటిది. దుర్యోధనుడు, కర్ణుడు, ధృతరాష్ట్రుడు విదురుమాటకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తాడు, అతడు పాండవ పక్షపాతి యని యెఱిగి కూడ, అని యీసడించినపుడు ఈ ముదుసలి జంబుకము అంటాడు:

"పలుకుల జెయ్యుఱ బాండవులకు బ్రీతి
గల యట్ల యుండుదు గాని, నాదు
హృదయంబు విదురున కెన్నండు నెఱిగింప,
నేను మీ తలంచిన యువ్విధంబ



Raja Kanukollu
Broker Associate

## Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?

## Put experience to your advantage..... Call Raja!

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Plan your next trip with us!**

**Professional Service**

**Best Fares**

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

తలచుచు నుండుదు" (ఆది.8-21)

ఈ విధంగా పుత్రవ్యామోహానికి ధర్మసంగతికి మధ్య యిఱుకులాటలో ఊగిసలాడుతూ బాధ పడ్డాడు ధృతరాష్ట్రుడు, అని భారత రచయిత మధ్యమధ్య తెలియపఱుస్తూనే వచ్చాడు.

ఇక పరమ పవిత్రుడైన భీష్ముని గుఱించి చూతాం. తన తండ్రి యొక్క వైవాహిక సుఖం కోసం తాను బ్రహ్మచారిగా ఉండవలె నని తీర్మానించుకున్నాడు. అతితృప్తిమంతుడైన తండ్రి వలన దుర్లభ మైన వరం పొందాడు, తన మరణం తన యిచ్ఛ కల్గిననాడే సంభవిస్తుందని. కౌరవరాజ సభలో తనను మించిన వృద్ధుడుగాని, బుద్ధి సంయుతుడుగాని లేడు. ఇంతే కాదు, వాని విలువిద్యాకౌశలం అద్వితీయం. అర్జుననంతవానికి తాను ఎన్నాళ్ళకు లొంగ లేదు. కౌరవపక్ష సైన్యాధిపతిగా ప్రార్థించబడినాడు. అయితే ఆయనకు తెలుసు ధర్మం పాండవుల పక్షాన, అధర్మం కౌరవుల పక్షాన ఉన్నవని. ఈ ఉత్కృష్ట తేజస్వి నిరంతరం కౌరవులు పాండవులకు కలిగించే ఇక్కట్టులను, అన్యాయమైన బాధలను మనస్ఫూర్తి గా నిరసించేవాడే కాని ఆ నిరసన కావ్యరూపంలో చూపి, విభీషణునిలాగా, తన రాజును వదలిపోలేదు. తుది యూపిరి వఱకు అనిష్టమైన యుద్ధపక్షంలోనే పోరాడి తన స్వామిపరాయణత్వం నిరూపించుకొన్నాడు. అయితే తన మనసు ప్రతి నిముసము ఎంత అదృశ్య - ఆందోళనకు లోనయియున్నదో? పాండవపక్షపాతం యుద్ధభూమిలో చివరి వఱకు అణగ్రదొక్కుకొని అజేయంగా అర్జునునితో యుద్ధం చేశాడు. ఆయన మనసు ప్రతినిముసం ధర్మానికి సేవాపరత్వానికి మధ్య చిక్కుకొని ఆయన కెంత క్షోభ కలిగించిందో? ఇలాంటి పరమ దుర్లభమైన పాత్రభారతములో ప్రశంసార్హంగా చిత్రింపబడింది.

వ్యాసవిస్తరణ భీతి కొంత కారణంగా మఱొక రెండు పాత్రలను గుఱించి మాత్రం సూక్ష్మంగా చర్చిస్తాను. ధర్మరాజును ముందు తీసికొందాం. ఇతడు సర్వధర్మపారీణుడని, "ఎవ్వాని వాకిట నిభమదపంకంబు, రాజభూషణ రజోరాశినడగు" ....... "అతడు కేవల మర్త్యుడె ధర్మసుతుడు" అన్న పొగడ్తను గన్న నీతిమంతుడు. - (విరాటపర్వము, 2-191)

ధర్మానికి మారుపేరుగా ప్రశస్తి గాంచినవాడు. యుద్ధ కాలంలో ద్రోణుని అనిర్వాచ్య బాణాగ్నికి తట్టుకొనలేని అర్జునుని జూచి, పాండవుల నీరసస్థితిని జూచి, అసత్యవచనం పలికాడు, "అశ్వత్థామ హతః" అని. ఈ మాట విన్న ద్రోణుడు హృదయం పగిలి అస్త్రసన్యాసం చేస్తాడు, అప్పుడు అర్జునుడు వానిని బాణం వేసి చంపవచ్చును, అన్నది ఊహ. కాని యిలాంటి అసత్యవచనం ధర్మరాజు చులకనగా స్వార్థియై పలికాడు, అంటే రచనా సౌష్ఠవం ఏముంటుంది? దానికి తగిన పునాది రాళ్ళు ముందు నిలబెట్టాలి. ఇది కృష్ణునకు తెలుసు. అదృష్టవశాత్తో, కావలెననో భీమునిచేత "అశ్వత్థామ" అన్న ఏనుగును చంపించారు. అప్పుడు అసత్యం కాదు తాను పల్కేది అన్న (స్వయం) తృప్తి కోసం. ఆ వాక్యం ధర్మరాజు ఉచ్చరించటమే కాక, మెల్లగా - గొంతు జీరవోయినట్లు, బహుశః - "కుంజరః" అని గొణుగుతాడు. నిజానికి అసత్యం అన్నది పల్కినవాని నిక్కమైన ఉద్దేశ్యం మీద ఆధారపడి యుంటుంది. అది లేక దాని వలన రాగల భౌతికప్రయోజనం అసంభవం అన్న పరిస్థితియిది. దాని కిటునటు ఏ చిలవలు పలవలు కలిపించినా, మౌలిక -ఉద్దేశ్యం కారణంగా అది అసత్యమే. కాని దాని ఱుపపు కోత కొంత చదును చేయటానికి ఇలాంటి పునాది పరిస్థితులు కల్పింబడినాయి. అన్నిటికి తలమానిక మన్నట్లు, శ్రీకృష్ణుని చేతనే చెప్పిస్తాడు "అసత్య వచన దోషము లేదు ప్రాణరక్షణ సమయంబున." (ద్రోణపర్వము, 5-310) భగవాన్ ఉవాచ! ఇంత పునాది కూర్చాడు భారతరచయిత, ధర్మరాజు శీలం కొంతగానైనా సంరక్షించే ఉద్దేశ్యంతో. ఈ పాత్రా చిత్రణ అతి ప్రజ్ఞావంతంగా సంఘటిల్లింది.

ఈ సందర్భంలో భారత రచయిత ధర్మరాజు శీలమును సాధ్యమైనంత గట్టిగా రక్షించటానికి, వాని చేతలకు బలవంతమైన పునాది యున్నదని సూచించటానికి పన్నిన ఉపాయాలు ప్రత్యేకంగా గమనీయములు. స్వార్థంతో ధర్మరాజు "శపీ" మని ద్రోణుని యొద్దకు పోయి అబద్ధం వచించలేదు. దానికి కొంత భౌతిక వాస్తవికతా సోపానం ముందు నిర్మించాడు. చివఱకు శ్రీకృష్ణుని చేతనే వాచ్యంగా తెలియజేస్తాడు, ఫరవాలేదు, అని. ఇలాంటి "పునాది" యే అంతకుముందు భీష్ముని యుదంతంలో కూడ నెలకొల్పబడింది. తొలుత ధర్మరాజు గుర్తు తెచ్చుకొంటాడు, తనతో భీష్ముడు వెనుక నొకమారు అన్నాడు, తాను కౌరవుల పక్షాన పోరాడినా, తనకు "హితంబగు కార్యంబు" చేయగలవాడనని. ఇది అతడు గుర్తుతెచ్చు కొనటమే కాక, తాను భీష్ముని యొద్దకుపోనున్నాడని తెలిసికొన్న శ్రీకృష్ణుడు వాని వధోపాయం తెలిసికొని రమ్మని సూటిగా సలహా యిస్తాడు. కేవలం పరమాత్మయే యిలా పల్కగా ధర్మరాజుకు ధైర్యం వస్తుంది తన మనసులోని మాట భీష్మునకు తెలియచేయవలెనని. ఈ




## *Tulip Travel*

**Ph. (973) 457-5450; fax: 908-879-8620; tuliptravel@gmail.com, www.tulipfly.com**

**Please call us and enjoy hassle free holidays to exciting destinations.**

**Crusie Packages, International and Domestic packages**
**to Caribbean, Mexico, Hawaii, Europe, Canada, Australia, New Zealand, China, and USA.**

**Airline, Hotel and Car reservations at all the destinations.**

**Call**

**Anita**

**Please make use of our professional services the next time you are making vacation/travel plans.**

**5 Heath Dr, Chester NJ 07930**

[redacted]

**NJ / NY Properties**

Residential and Commercial

For our Latest Rates Visit:

**www.columbiamtg.com**

**Contact: Anil Agrawal**



Most trusted name in business for 14 years!!

No Surprises at Closing. Guaranteed!!

**(609) 799-5639**

E-mail: loan@columbiamtg.com

5 Brians Way, Princeton Junction, NJ 08550

Licensed Mortgage Banker, NJ Dept. Of Banking & Insurance. Registered Mortgage Broker, NY Dept. of Banking.

విధంగా ధర్మజుని పాత్రచిత్రణంలో భారత రచయిత తీసికొన్న ప్రత్యేక తాపత్రయం మనకు అర్థం అవుతుంది.

ఇలాంటి సందర్భ క్రమచింతన అవసరం, ఒక సంఘటన లోని ధర్మాధర్మాలు విచక్షణ చేయుటంలో, నన్న దృష్టితో, భీముని పాత్రను రూపించటంలో భారతకర్త ప్రత్యేక జాగ్రత్త వహించాడు. భీమునికి "మెయిలావు" కాని "కౌశలము పెంపున" దుర్యోధను "డధికుండని" (శల్య పర్వము. 2-289) కృష్ణునికి తెలుసు. గదాయుద్ధంలో భీముడు దుర్యోధనుని తొడ మీద కొడతాడు. ఇది ధర్మరీత్యా సమ్మత చర్యకాదు. తరువాత వాని నెత్తురు త్రాగుతాడు. ఇది ఒక విధంగా మానవతకు ఎదురుపోటు. కాని యీ రెండు తాను చేస్తానని అంతకు ముందు భీముడు ప్రతిజ్ఞలు చేశాడు. ఈ యుద్ధకృత్యాల యెడ బలరాముడు కూడ నిరాదరణ చూపాడు. అర్జునుడే "ప్రియంబందని డెందంబుతో (గీడుమేలారయక యూరకుండె" శల్యపర్వము. 2.310) ఈ సందర్భంలో భీముని పక్షాన, వాని శీలచిత్రణలో, కొంత ప్రత్యేక జాగ్రత్త వహించ వలసినట్లు భారతకర్తకు తోచింది. అందువలన శ్రీకృష్ణుని ఊతగా తీసికొని వాని చేత చెప్పించాడు, "కలియుగంబు బొరవ యాసన్నం బయ్యె నివ్విధంబులు ధర్మంబులై చెల్లకుండునే" (శల్యపర్వము. 2.305) యని. అంతేకాక దుర్యోధనాదులు చేసిన దుష్కృత్యాలను, పాండవులకు వారు కలిగించిన దౌర్భాగ్యాలను ఏకరవు పెడతారు.

ఈ విధంగా భీముని పక్షాన కొంత జాలి, సానుభూతి ఉదయించునట్లు రచన సాగించబడింది. భీముని పాత్రచిత్రణలో ఈ విధానం కొంత తులనం కల్గించగలదని భారత కర్త ఊహ అయియుంటుంది.

భీమునికి దుర్యోధన దుశ్శాసనుల మీద క్రోధం ప్రతి నిముసం రెచ్చగొట్టుటకా యన్నట్లు ద్రౌపది తన శిరోజములను ముడివేసికొనక అలాగే వదలియుంచింది. - ఆదుర్మార్గులు హంతం అయేవఱకు. ఇలా గాలికి ఎగురుతున్న శిరోజములు అనుక్షణం పాండవులకు - ముఖ్యంగా భీమునకు - వారి మీద క్రోధం సజీవంగా నిలబెట్టటమేకాక, ఆపతివ్రతకు వారు ఎంత కుత్సితమైన బాధ కలిగించారో తమంతతామే చాటుతూ ఉండేవి. ఈ విధంగా భీమునిలో క్రోధాగ్ని రగులుతూ వానిని దుర్యోధన సంహారానికి ఉద్విగ్నుని చేయటంలో ఆ ముడివేయుని కేశరాసి ఎంతో నిశ్శబ్దసందేశంలాగా పనిచేసింది; భీమునికి దుర్యోధనుని మీద సంహారకావేశం ప్రజ్వలింప జేసే అతిప్రజ్ఞావంత దృశ్యంగా పరిణమించింది. మాటలను మించి, రెచ్చగొట్టే సందేశం ఆవిడిపోయిన శిరోజాలలో ఉంది. భీముని ప్రచండ కోపాగ్నికి అవాక ఇంధనంగా సృష్టించాడు భారత రచయిత. వాని పాత్రచిత్రణంలో, వానికి దుర్యోధన వధాఘట్టంలో కల్గిన భీభత్సబుద్ధులను తులనం చేయటంలో, ఈ భౌతికచిత్రం ఎంతో రసవంతంగా రూపొందింపబడింది.

ఇంతేకాదు. కృష్ణుడు సంధికై వెళ్ళునప్పుడు ద్రౌపది తన సందేశంగా పల్కిన మాటలీ క్రింది విధంగా ఉన్నాయి;

"ఈ వెంట్రుకలు వట్టి యీడ్చిన యా చేయి
దొలుతగా బోరిలో దుస్ససేను
తనువింత లింతలు తునియలై చెదరి రూ
పడియున్న గనియుదు కాఱుగాన్ " (ఉ.3-117)

ఈ చిచ్చు వంటి మాటలకు ముందు కృష్ణుడు భీముని ఎగతాళి చేస్తాడు:

వెఱపెట్టిది యో యెన్నడు
నెఱుగని నీ యట్టివాని కెవ్వరొకో యీ
పిఱికి తనమింత యలవడ
గఱచిన వారనుచు శౌరి కలకల నవ్వెన్." (ఉ. 357)

ఇన్ని విధాలుగా భీమునిలోని ప్రతి కణము అగ్గి తున్కగా చేయజూచాడు భారతకర్త, దుర్యోధన సంహారానికి తగిన నాందిగా.

ఇలా చెప్పుకు పోవచ్చును గాని, యీ వ్యాసం యొక్క మూల ఉద్దేశ్యానికి వస్తాను. మహాభారతం రచించిన వ్యాసుడు, అది తెనిగించి పెక్కు తావుల స్వతంత్రగంధంగా చక్క దిద్దిన కవిత్రయం వారు, అందలి పాత్రలను చిత్రించటంలో ఎంత నేర్పరితనం చూపారో స్థాలీపులాక న్యాయంగా చూపటమే ఈ వ్యాసం యొక్క ప్రధాన ఆశయము. ఆకావ్యం చదువుతున్నంతసేపు రంగం మీద నటులు సజీవంగా కదలుతున్న పులకరింపు మనకు కలుగుతుంది. దీనికి కారణం అందలి పాత్రలు సజీవంగా మన యెదుట విహరిస్తూ న్నారన్నట్లు మనకు అనిపించటమే. దీనికి ప్రధాన హేతువు ఆపాత్రల చిత్రణలో రచయితకు గల చాకచక్యమే! చిరవర కొక మాట. ఈ చాకచక్యం అంతులేనిది అనిపిస్తుంది. చదువరి బుద్ధిసామర్థ్యాలను బట్టి అది విస్తృతిస్తూ ఉంటుంది.

********************

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

*Kalaimamani, Gaanakala Saarwa Bhowma*

கலைமாமணி, கான கலா சார்வ பௌமா

☎ : 2435 8686
Pager : 9628 456 288
Mobile : 94440 22 598



**Dr. P. B. SREENIVOS**

**டாக்டர் பி.பி. ஸ்ரீநிவாஸ்**

Cine Singer - Poet - Lyricist & Music Director

திரைஇசைப்பாடகர், கவிஞர், பாடல் ஆசிரியர் மற்றும் இசையமைப்பாளர்

**President, Tamil Nadu Iyal Isai Nataka Mandram**

தலைவர், தமிழ் நாடு இயல் இசை நாடக மன்றம்

Advisor, T.N.Govt. Music Schools

கலை இயல் அறிவுரைஞர், தமிழ் நாடு அரசு இசைப்பள்ளிகள்



Tamil Nadu Iyal Isai Nataka Manram,
Ponni, 31,Greenways Road, Chennai - 600 028.
Phone : 24937471
Tamil Nadu Government Music College Campus,
Thendral, Greenways Road, Chennai - 600 028.
Phone : 24937217

Res : Shree Mandir, House No.9, Plot 310A,
2nd Cross Street, West CIT Nagar,
Chennai - 600 035
E-mail : pbsreenivos2003@yahoo.com

Post Box 3355,
Chennai - 600 035

"పోషించాలి
భాషించాలి"

చెన్నై క్యాంప్
22/4/2007
ఆదివారం

నుడులలోన తెలుగు నుడి, పసిడి వెలుగు నుడి!
నుడులలో తెలుగు నుడిది, ప్రత్యేక పలుకుబడి!!
తీయని తెలుగున తేనెది, మార్దవ సాహిత్యం!
కళల లోన కళ ఒలుకగా వెలిసె తెలుగు సాహిత్యం!
తెలుగుల కళాభిమాన మహత్తమ మహోన్నతం!
తెలుగు కళాసమితి కళాసేవ నిరుపమానం!!
తృప్తి నిచ్చె నమితమగా తెలుగుల మృదుగానం!
తెలుగుభాష తిమిరంలో దారిజూపు దీపం!!
తెలుగుల జీవన నౌక, చేరితీరునది తీరం!
దినదినం వర్ధిల్లె, కవితకే తెలుగాధారం!!
సతత మనోల్లాసానికి, "కళలని పోషించాలి!
సత్కృషికి ఫలితమొసగు తెలుగున భాషించాలి!!!

రచన మరియు సమర్పణ
కలైమామణి డా॥ పి.బి.శ్రీనివాస్

స్వరములకే
మధురిమనిచ్చి
మధురిమకే
స్వరములగూర్చి
స్వచ్ఛమైన కంఠముతో
స్పష్టంగా అందించిన
పిబిఎస్ గాన లహరి
తరతరాలు పారే ఝరి
నవ వికసిత సుమసౌరభ
లలితగీత ఘన భావరి
నవనీత సుధా భరిత
అనుపమాన రస మాధురి.

— చంద్రుపట్ల తిరుపతి రెడ్డి

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla espanol, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


## ధ్వని

ధ్వని, ధ్వని, నిరంతరం ప్రతి ధ్వని
నా చిన్న తనాన పేదరికపు పద ధ్వని
అమ్మ కన్నీటి చాటున నాన్న అధికార ధ్వని
చదువుల తల్లి ఒడిలో పతులు బెత్తం ధ్వని
ఆటపాటలలో అన్నయ్య అధికార ధ్వని
నా చిరు వయసు బొజ్జలో ఆకలి ధ్వని
పట్టణాన చేరాక బస్సుల రోదన ధ్వని
ఇరుకు ఇళ్ళలో ప్రతి ధ్వనించే ఊపిరి ధ్వని
నా ఈడులో మొగదారి చిలిపి ఔప్పలధ్వని
ఆఫీసులో తోడివారి వెకిలి ధ్వని
ధ్వని, ధ్వని
నా మనసున మాత్రం నిరంతరం, ఒంటరి ధ్వని
ఈ ధ్వని నుంచి అతి దూరంగా
ప్రశాంతి వైపు వేసే అడుగుల ధ్వని
ఈ భౌతిక ధ్వనులన్నీ దాటి
నిశ్శబ్ద స్మశానంలో నిదురించే సమయాన
మ్రోగింది ఒక ధ్వని
అదే నా ఆత్మ పరమాత్మను చేరే
చప్పుడు లేని శాశ్వత ధ్వని

--వి. వసంతబాలమోహన్‌దాస్

## గరికపూవు

గరికలోన పుట్టిన మధుర రూపమేగాని
పరిమళమ్మే ఎరుగనిది
గడ్డిపోచలనడుమ గరికపూవు
రేఖ రేఖల యందు రంగు పరిపూర్ణమైనాగాని
కురుల నలరించు భాగ్యమ్ము నోచుకోలేనిది
గడ్డిపోచలనడుమ గరికపూవు
కొమ్మకొమ్మకి అమిరి అందం చిందించునేగాని
కాలి అడుగున నలిగి చితికిపోయేది
గడ్డిపోచలనడుమ గరికపూవు
చిరు గాలికి ఊగి నృత్యమాడునుగాని
దైవ పూజల దైనందు అర్హత ఎరుగనిది.
గడ్డిపోచలనడుమ గరికపూవు
పూదోటలలోవున్న పుష్పరాజములకన్న
అణగి మణగి వుండునది గరికవనములోన
గడ్డిపోచలనడుమ గరికపూవు
పూజదోషమో, జన్మలో పాపమో గాని
అదే మట్టిలో అన్య పుష్పాల సాంగత్యమెరుగనిది
గడ్డిపోచలనడుమ గరికపూవు
దైవ సృష్టిలోన, అదే దైవ దృష్టిలో వేరేలనని
కొరత నాది ఏమని విలపించునది
గడ్డిపోచలనడుమ గరికపూవు
కొరత ఏమి, సాటి ఏలకానని విలపించునది.

భమిడిపాటి కామేశ్వరి

# మహాకవి గురజాడ అప్పారావుగారి జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన

- N.S.N.Murty, Hyderabad

నవయుగ వైతాళికుడు, ఆధునిక తెలుగు భాషా యుగకర్త, తెలుగు సాహిత్యంలో పెద్ద మలుపు తెచ్చిన మహనీయుడు, మహాకవి అయిన గురజాడ వెంకట అప్పారావుగారు విశాఖపట్టణం జిల్లా, ఎలమంచిలి తాలూకాలోని రాయవరం గ్రామంలో 1862, సెప్టెంబరు 21వ తేదీన మాతామహుల ఇంట జన్మించారు. తండ్రి వేంకట రామదాసు. తల్లి కౌసల్యమ్మ.

ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడే తమ్ముడు శ్యామలరావుతో కలసి ఇంగ్లీషు పద్యాలు రాస్తూవుండేవారు. 1883 లో 'సారంగధర' పద్యకావ్యాన్ని ఇంగ్లీష్ భాషలో రచించేరు. ఈ రచనను చదివి బెంగాల్ లోని రేస్ అండ్ రయ్యత్ పత్రిక సంపాదకుడు శంభుచంద్రముఖర్జీ ముగ్దుడై, అప్పారావుగారిని పొగుడుతూ ఉత్తరం రాసి, కవిగా అప్పారావుగారికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఇంకా బాగా రాయడానికి కొన్ని సూచనలు ఇచ్చేడు.

ఈ ఉత్తరం విజయనగరంలోని ఇండియన్ లీజర్ అవర్ అను ఆంగ్ల పత్రికలో ప్రచురణమయి, అప్పారావు గురించి మహారాజా ఆనందగజపతిగారికి తెలియడమయింది. అప్పారావుగారు 1884 లో విజయనగరంలోని మహారాజా కాలేజీ హైస్కూలులో ఉపాధ్యాయుడిగా నెలకు 25 రూ. ల జీతం మీద పని చేసేరు. 1886 లో బి.ఎ. పాస్ అయ్యేరు. 1887 లో మహారాజా కాలేజీ లో నెలకు 100 రూపాయల జీతం మీద ఇంగ్లీషు లెక్చరరుగ జేరేరు.

తెలుగువారు, తెలుగుభాష చేసుకొన్న అదృష్టం కొలది 1887 లో ఆనందగజపతి మహారాజాతో పరిచయం ఏర్పడింది.

ఆ రోజుల్లో విశాఖపట్టణం జిల్లాలోను, పరిసర ప్రాంతాలలోను కన్యాశుల్కం దురాచారం విరివిగా ఉండేది. బొడ్డూడని పిల్లలకు కూడా డబ్బు తీసికొని వయసు ముదిరినవారితో వివాహాలు కుదుర్చుకొనేవారు తల్లిదండ్రులు. కడుపులో పెరుగుతున్న పిల్ల ఆడో, మగో తెలియకపోయినా కన్యాశుల్కంకోసం వివాహబంధాలు ఏర్పడేవి. ఈ దారుణాన్ని ఏదోవిధంగా అరికట్టాలని మహరాజావారు ధ్రుఢ సంకల్పంతో వున్నారు.

అదేకాకుండా మన మహిళాలోకంలోని ఎంతో నిస్సహాలైన ఒక భాగంలోని వారిని సాంఘిక అవినీతి క్రిములతో నిండిన దుర్భర దాస్యంనుండి కాపాడడానికి ఆనందగజపతి ఆలోచిస్తున్నారు. తనను ఇంతగా బాధించిన ఈ దారుణ దురాచారాలను ఇతివృత్తంగా చేసి నాటకం రాయించాలని మహారాజా తలపెట్టేరు.

తనకు ఆప్తుడైన అప్పారావుగారి రచనా పటిమను గ్రహించి ఆనందగజపతి ఒకనాడు అప్పారావుగారిని పిలిచి ప్రజలందరికి అర్థమయ్యే వ్యవహారిక తెలుగు భాషలో 'కన్యాశుల్కం' దురాచారం మీద ఒక నాటకం రాయమన్నారు. అప్పారావుగారు అప్పటివరకు తెలుగులో ఏరచనలు చేయలేదు. అందువలన తనకు ఇంగ్లీషు భాషలో రాయడం కొంత అనుభవం ఉన్నా తెలుగులో రచన చేసే ప్రజ్ఞలేదని తమ నిస్సహాయతను రాజావారికి తెలియజేసేరు. కానీ, రాజావారు అంతటితో వూరుకోక పలుమార్లు కన్యాశుల్కం రచన గురించే ప్రస్తావించేవారు. అయినా అప్పారావుగారు తన శక్తి సామర్థ్యాలమీద తనకే నమ్మకం లేక అటువంటి రచన చేయడానికి సాహసించలేకపోయారు. కాని అప్పారావుగారి రచనా పాటవం మీద రాజావారికి నమ్మకం పోలేదు.

ఇట్టి పరిస్థితులలో ఒకనాడు రాజావారు తన ఆస్థానంలోవున్న హరికథాపితామహుడు అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసుగారిని, అప్పారావుగారిని రైలులో కలకత్తాకు తీసికొని వెళ్ళేరు. రైలు హౌరా స్టేషను చేరగానే మహారాజావారు గబగబా రైలు దిగి వెళ్ళిపోయేరు. నారాయణదాసుగారు, అప్పారావుగారు తమ సామాను సర్దుకొంటూ ఇంకా రైలులోనే వున్నారు. రాజావారు గేటువద్ద తమ టిక్కెట్టు కలెక్టరుకు ఇచ్చి టిక్కెట్టు కలెక్టరుతో ఇలా అన్నారు, "చూడండీ! ఫస్టుక్లాసుబోగీలో దున్నపోతుల్లా ఉన్న ఇద్దరు మగవాళ్ళు నాతో ప్రయాణం చేసారు. వాళ్ళదగ్గర టిక్కెట్లు లేవు. 'ఇది ఫస్టుక్లాసు కంపార్టుమెంట్. మీదగ్గర్ టిక్కెట్లువుండి ఎక్కుతున్నారా?' అని నేనడిగితే "మాకు టిక్కెట్లు అక్కరలేదు, నీ పని నువ్వు చూసుకో" అని నన్ను బుకాయించి బోగీలో కూర్చున్నారు. వారిద్దరిని పట్టుకొని టిక్కెట్లు లేకపోతే తగిన శిక్ష విధించండి."

టిక్కెట్టు కలెక్టరు బోగీ చేరేటప్పటికి దాసుగారు, అప్పారావుగారు బోగీ దిగి రాజావారికోసం వెతుక్కుంటున్నారు.

"టిక్కెట్లు ఏవ" ని అడిగితే "మా టిక్కెట్లు రాజావారిదగ్గర ఉన్నాయి. వారు ముందుగా వెళ్ళిపోయేరు. వారికోసమే వెదుకుతున్నాము." అని ఇద్దరూ సమాధానం చెప్పేరు.

"మీ దొంగ నాటకాలు ఆపండి! రాజావారు లేరూ, గీజావారు లేరు. మీరు టిక్కెట్లు లేకుండా first class compartment లో ప్రయాణం చేసారు. మీమొహాలు చూస్తేనే తెలుస్తోంది మీరెటువంటివారో" అని గొడవ చేసేడు టిక్కెట్టు కలెక్టరు.

Dentistry For All Ag

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

# DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

| | |
|---|---|
| **Digital Radiography:** | Fast & Safe X-rays With Less Radiation |
| **Preventative Care:** | *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment* |
| **Oral Surgery:** | Surgical & Non-Surgical Extractions |
| **Endodontic Therapy:** | *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy* |
| **Periodontal Therapy:** | Soft Tissue Management with Prodentec Ultrasound Scalers |
| **Prosthetic Dentistry:** | Metal Free Partials, Complete Dentures & Night Guards |
| **Cosmetic Dentistry:** | *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges* |

- Affordable Quality Dental Care For Entire Family
- Special Courtesy For Patients Without Insurance
- Gentle Care for Sensitive Patients
- Personalized Care for All Ages
- Most Insurance Plans Accepted
- Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

అప్పుడు దాసుగారూ, అప్పారావుగారు తమ వివరాలు చెప్పుకొని తాము అబద్ధం ఆడలేదని, తాము రాజావారితో కలిసి విజయనగరంనుండి వచ్చేమని మొరపెట్టుకున్నారు. కానీ, టిక్కెట్టు కలెక్టరు వారి మాటలు తోసిపుచ్చి టిక్కెట్టు ఖరీదూ, దానితోపాటు టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసినందుకు జరిమానా కట్టమన్నాడు. లేకపోతే పోలీసులను పిలిచి జైలులో పెట్టిస్తానన్నాడు. వీళ్ళిద్దరు రాజావారికోసం ప్లాట్ ఫారం అంతా వెతికేరు. కాని, రాజావారు ఎక్కడ కనపడతారూ?

ఆయన ఎప్పుడో గేటుదాటి వెళ్ళిపోయేరు వీళ్ళిద్దరి టిక్కెట్లు తన దగ్గర పెట్టుకొని.

టిక్కెట్టు కలెక్టరు నక్షత్రకుడిలా వీళ్ళవెంటబడి 'పోలీసులను పిలవమంటారా లేక డబ్బు కడతారా? అని ప్రతి క్షణం భయపెడుతున్నాడు.

ఖిన్నవదనుడై అప్పారావుగారు భహుశా రాజావారు తమ టిక్కెట్ల గురించి మరిచిపోయి బయటకు వెళ్ళిపోయివుంటారని అనుకొని, తమకు కృష్ణజన్మ స్థానం సందర్శించే కర్మ తప్పదేమోనని బాధ పడుతున్న వేళ, దాసుగారికి మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఆయన వెంటనే తన తలపాగా తీసి దానిని వెడల్పుగా చేసి ప్లాట్ ఫారం మీద పరచి దాని పక్కనే కూర్చొని తన శ్రావ్యమైన గొంతుకతో అద్భుతంగా తెలుగులో భజన పాటలు పాడేరు. నారద, తుంబురుల గానానికి సాటియైన దాసుగారి మధురమంజులమైన గానానికి భాష తెలియకపోయినా, ముగ్ధులై ఆయన సంగీత సౌరభాన్ని ఆఘ్రాణించి బెంగాలీ ప్రయాణీకులు ఆయన పరచిన పంచెమీద డబ్బులు వెదజల్లేరు. ఒక 20నిముషాల తర్వాత దాసుగారు పాడటం ఆపేరు. అప్పారావుగారు వచ్చిన డబ్బులు లెక్కపెడితే టిక్కెట్లకు, జరిమానాకు కట్టవలసిన పైకం కన్నా రెట్టింపు వుంది. ఆవిధంగా దాసుగారు తన గానమాధుర్యంతో ఆపదనుండి తను తప్పించుకోవడమేగాక, అప్పారావుగారినికూడా తప్పించేరు.

జరుగుతున్న తమాషానంతటిని ఆనందగజపతి మహారాజావారు గేటు అవతల నిలబడి కటకటాలలోంచి చూస్తూనేవున్నారు. అప్పారావుగారు, దాసుగారు గేటు ఇవతలికి వచ్చి రాజావారిని చూసి" రాజావారూ! మీరు మా టిక్కెట్లను మీదగ్గర పెట్టుకొని మరిచిపోయేరు. మమ్ములను ఆ టిక్కెట్టు కలెక్టరు నానా బాధలు పెట్టేడు." అన్నారు.

"నేను మరిచి పోలేదు. కావాలనే అలా చేసేను. జరిగిన తతంగమంతా కటకటాలలోంచి నేను చూస్తూనేవున్నాను" అని రాజావారు అంటే ఆశ్చర్యపోవడం వీళ్ళిద్దరి పని అయింది.

"నేను అలా ఎందుకు చేసానో మీకు గెస్టు హౌస్ కు వెళ్ళేక చెపుతాను" అని ఇద్దరిని తీసికొని వసతి గృహానికి వెళ్ళేక అప్పారావుగారితో రాజావారు ఇలా అన్నారు.

"చూడు అప్పారావు! మనిషి జీవించడానికి తిండి ఒకటే సరిపోదు. దానికి తోడు ఒక కళకూడా వుండాలి జీవితానికి నిండుతనం తేవడానికి. దాదాపు 19 వందల సంవత్సరాల క్రితమే జీసస్ క్రైస్టు అన్నాడు "man does not live by bread alone " అని. మీరిద్దరూ ఈవేళ చిక్కుకున్న ఆపదనుంచి నారాయణదాసుగారి సంగీతకళ కాపాడింది. నీకు చేతనైన కళ రచనా వ్యాసంగము అని నాకు తెలుసును. కానీ నీవు దాన్ని గుర్తించలేకపోతున్నావు. తెలుగులో రాయలేవన్న అనుమానాన్నివీడు. నువ్వు రాయడం మొదలు పెడితే సాధనతో నువ్వు పెద్ద రచయితవు కాగలవు. ఈ విషయంలో వేమన నీతివాక్యం జ్ఞాపకం పెట్టుకో:

"అనగననగరాగమతిశయించు..... తినగతినగ వేము తియ్యనుండు
సాధనమున పనులు సమకూరు ధరలోన విశ్వదాభిరామ వినురవేమ"

నీకు రచయితగ ఉజ్వల భవిష్యత్ వుంది. నేను ఇదివరకు చెప్పినట్లు ప్రజలకు అర్ధమయ్యే సులభమైన వ్యవహారిక భాషలో "కన్యాశుల్కం" మీద నాటిక వ్రాయి".

రాజావారు ఇచ్చిన ప్రోత్సాహంతో అప్పారావుగారు కన్యాశుల్కం నాటకం వ్రాయడానికి ధృఢంగా సంకల్పించి విజయనగర పరిసరప్రాంత పల్లెటూళ్ళను సందర్శించి అక్కడ నివసిస్తున్న ప్రజల జీవన విధానాన్ని కొన్నాళ్ళు గమనించేరు. నిజజీవితంలో ఆయనకు ఆ పల్లెటూళ్ళలో అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్లు వంటి ఛాదస్తపు బ్రాహ్మణులు తారసిల్లేరు. ఆ అనుభవాలనన్నిటినీ క్రోడీకరించి అప్పారావుగారు 'కన్యాశుల్కం' నాటకం రాజావారు కోరినట్లే సులభమైన వ్యవహారిక భాషలో రచించేరు. 1892, ఆగష్టు 18 వ తేదీన 'కన్యాశుల్కం' నాటకం మొదటి కూర్పు, ప్రదర్శన జరిగేయి. 1909 లో రెండవ కూర్పు, ప్రచురణ జరిగేయి.

కన్యాశుల్కం ఆధునిక తెలుగు సాహిత్యానికి ఆదికావ్యం అవడం ఒక్కటే కాక, ఇప్పటివరకు తెలిసినంతవరకు గురజాడ రాసిన మొట్టమొదటి తెలుగు రచన కూడా. కన్యాశుల్కం రెండు కూర్పుల పీఠికల్లోను, అంకిత పత్రం లోను ఉన్న గురజాడ ప్రవచనాలు ఆధునిక భాషా సాహిత్యాలకు పవిత్రోపదేశాలు. అవి ఆయన ఉద్యమానికి పునాది రాళ్ళు. ప్రగాఢమైన ధార్మికావేశంతో వాటిలో ఆయన తన మూలభావాలను ఈ క్రింద విధంగా తెలియచేశారు.

సమాజాన్ని అపదిష్టపాలు జేసే పరిస్థితిని కళ్ళముందర పెట్టి, నైతికభావాల ఉన్నత ప్రమాణాన్ని ప్రాచుర్యానికి తేవడం కంటే సాహిత్యానికి ఉత్తమమైన కార్యమేదీ ఉండదు.

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

చెడును జనరంజికమైన నాటకంలో బయటపెట్టి ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చెయ్యాలి.

ప్రజాబాహుళ్యంలో చదవడం అలవాటయ్యేంతవరకు ఇటువంటి ఆరోగ్యకరమైన ప్రభావాన్ని నాటకరంగం నుండి మాత్రమే ఆశించగలం.

కావ్యభాషకంటే బాగా తెలిసేది కాబట్టి కన్యాశుల్కం వాడుక భాషలో రాయడం జరిగింది. అది నాటకోచితమైన భాష అవడంవల్ల కూడా.

తెలుగు కావ్యభాషను గొప్ప నాగరికత సాధనంగా చెయ్యాలనుకొంటే దానిలోని అనవసరమైన వాడుకలోలేని పదాలను తప్పకుండా తొలగించివేయాలి.

తెలుగు కావ్యభాష, సంప్రదాయం తెలుగువారిమీద రుద్దబడిన పెద్ద ప్రతిబంధకాలు. సంకెళ్ళను పూజించేవారు, వాటిని పూజించాలనుకుంటే పూజించనివ్వండి.

మాతృభాషలోని సాహిత్యం రైతులను తట్టి లేపుతుంది. భారతదేశంలోని ఇంగ్లీషువారిని కూడా తట్టి లేపుతుంది. దానికి ఉన్న సదవకాశాలు అపారం.

తెలుగులో నూతన కావ్యభాషను రూపించేది వాదోపవాదాలు కావు. గొప్ప రచయిత దానిని రాసి సృష్టిచేయాలి. అతని కోసం మనం రంగాన్ని సిద్ధం చేసి ఉంచుదాం.

ఇటువంటి మూలభావాలతో, సంకల్పాలతో, అపూర్వమైన ఉపజ్ఞతో రాసిన కన్యాశుల్కం, ఇతర రచనలు గురజాడను ఆధునిక సాహిత్యయుగకర్తను చేసాయి.

**గురజాడ ఇతర రచనలు**

ముత్యాలసరములు, కాసులు, కన్యవు, లవణరాజుకల, థామస్ పిటియస్, పూర్ణమ్మ, దేశమును ప్రేమించుమన్నా-దేశభక్తిగీతం మొదలగునవి.

ఇజాలకు అతీతంగా గురజాడ రాసిన ఈ క్రింద ఉదహరించిన పల్కులు తెలుగువారికేకాక మొత్తం మానవజాతికే మార్గదర్శకాలు, ప్రబోధకాలు.

"దేశమును ప్రేమించుమన్నా మంచి యన్నది పెంచుమన్నా"

"దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్"

"తిండి కలిగితే కండ కలదోయ్
కండకలవాడే మనిషోయ్"

"ఈసురోమని మనుషులుంటే
దేశమేగతి బాగుపడునోయ్"

దేశాభిమానము నాకు కద్దని వట్టిగొప్పలు చెప్పుకోకోయ్
పూని ఏదయినా ఒక మేలు కోరి జనులకు చూపవోయ్"

"సొంతలాభము కొంత మానుకొని
పొరుగు వాడికి తోడుపడవోయ్"

"మనిషి చేసిన రాయి రప్పకు మహిమ కలదని సాగి మ్రొక్కుతు
మనుషులంటే రాయి రప్పలకన్నా కనిష్టంగా చూస్తావేల బేలా"

"మంచి అన్నది మాల అయితే
నేను మాలనే అవుతా"

తెలుగుజాతికి, తెలుగు భాషకు ఎనలేని మేలు చేసిన మహాకవి తన 53 వ ఏట అనగా 1915 సంవత్సరంలో నవంబరు 30 వ తేదీన విజయనగరంలో స్వర్గస్తులయ్యేరు. గురజాడ జీవితంలో కలకత్తా సంఘటన జరిగివుండకపోతే భవుశా తెలుగువారు మరోమహాకవి శ్రీశ్రీ తెలుగు సాహిత్యరంగంలో ప్రవేశించేవరకు, వ్యవహారిక భాషలో రచనలు చదివే అదృష్టాన్ని కోల్పోయేవారేమో!

శ్రీశ్రీ కూడా గురజాడ ఘనతను పొగుడుతూ "గురజాడ ఏర్పరిచిన పుంతను నేను కాస్త వెడల్పు చేసేను అంతే" అన్నాడు. గురజాడ మహా అయితే ఒక ఇంగ్లీషు ప్రొఫెసరుగా మిగిలిపోయేవారేమో!

ప్రముఖుల జీవితచరిత్రలను సునిశితంగా పరిశీలిస్తే ప్రతివారి జీవితంలో ఏదోఒక మహత్తరమైన సంఘటన అనూహ్యంగా వారి జీవితాన్ని మలుపు తిప్పినట్లు మనకర్థమౌతుంది. దీనికి ప్రపంచప్రఖ్యాతి చెందిన విశిష్టమైన ఉదాహరణ 1893లో బారిష్టర్ మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధి గారికి సౌత్ ఆఫ్రికాలోని నేటాలు రాష్ట్రరాజధాని మార్టిజ్ బర్గు రైల్వే స్టేషను లో జరిగిన అవమానము. ఈ సంఘటన గాంధీజీ సహాయనిరాకరణోద్యమానికి నాంది పలికింది.

"ప్రముఖుల జీవితాలను మలుపు తిప్పిన సంఘటనలు" అనే నా గ్రంధం త్వరలో ప్రచురణ కాబోతోంది. దానిలోని ఒక భాగమే "గురజాడ జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన" అని మనవి చేస్తూ మీవద్ద శలవు.

******************************************

**సెల్**

చెవిలో జోరీగలాగ ఉన్నది యీ సెల్
కాని సెల్ సెల్లోనే ఉన్నదిగా సెల్
నెలకో రెన్నెల్లకో సెల్ చేస్తుంది జేబు గుల్ల
ఈ మహమ్మారి సెల్ లో ఏముందో
చూస్తే అంతా డొల్ల.

---- మేడిచర్ల వేంకట రామశేషు

******************************************

# నామకరణము

- మార్తి రామకృష్ణశాస్త్రి

పేరులో'నేముంది' అని ఒకరంటే 'పేరులోనే ఉంది పెన్నిధి' అని మరొకరన్నారు. ఎవరేమన్నప్పటికీ నామకరణము - అంటే శిశువుకు పేరు పెట్టటం ప్రస్తుత పరిస్థితులలో చర్చనీయాంశం అవుతోంది. నూతన మాతాపితరులు తమ శిశువులకు ఏవిధంగా పేరు పెట్టాలి అనే డైలమాలో పడుతున్నారు. ఏ అక్షరంతో పేరు పెట్టాలి అని సందేహిస్తున్నారు. పంచాంగాలలో చూస్తేనేమో చూ, చే, చో, ల - అశ్విని అని ఉంది. అంటే, అశ్వినీ నక్షత్రంలో మొదటి పాదంలో పుడితే 'చూ' అనే అక్షరంతో; రెండవ పాదంలో పుడితే 'చే' అనే అక్షరంతో పేరు పెట్టాలి అని అనుకుంటున్నారు. వాస్తవానికి ఇది వ్యతిరేకం అవుతోంది. శాస్త్రకారులు ఈ విధానాన్ని ఏర్పాటు చేసింది ఎందుకంటే, 'చూడామణి' అనే పేరుతో ఒకామె ఉన్నది అనుకుందాం.

ఆమె తన జన్మ నక్షత్రం మరచిపోయింది. దేవాలయానికి వెళ్ళినా, ఏదైనా మంచిరోజు కావాలన్నా పూజారిగారి మొదటి ప్రశ్న, 'మీ నక్షత్రం ఏమిటి?' అని. అటువంటి పరిస్థితులలో ఆమె పేరు 'చూ' అనే అక్షరంతో ప్రారంభం అవుతుంది కాబట్టి ఆమె నామ నక్షత్రం అశ్విని మొదటి పాదం అవుతుంది. అంటే, నామాన్ని బట్టి వచ్చే నక్షత్రం నామ నక్షత్రం అవుతుంది. అంతేగాని అశ్వినిలో పుట్టినవారికి ఈ విధంగా పెట్టమని కాదు. మరి కొంతమంది ఈ విధంగా ఎందుకు పెట్టారు? ఈ పద్ధతి ఎందుకు వచ్చింది? అని ఆలోచిస్తే-- పూర్వం కొంతకాలం క్రితం వరకు exact గా పుట్టిన తేది, సమయం రాసిపెట్టే వాళ్ళు కాదు. కారణం - ఎక్కువమంది పుట్టటం, అప్పటి ఆరోగ్యకారణాలరీత్యా పుట్టిన వారందరూ బ్రతకక పోవటం. కనీసం ఈ విధంగా పేరు పెట్టే నక్షత్రం గుర్తు పెట్టుకుంటారేమో అని కావచ్చు.

కానీ ప్రస్తుత పరిస్థితులలో మనకి technology పెరిగింది. పుట్టిన సమయం, తేది అన్నీ record చేసుకుంటున్నాం. జాతకం వేయిస్తున్నాం. అందువలన మనం శాస్త్రంలో చెప్పబడినట్లుగా పిల్లలకు పేర్లు పెట్టవచ్చు. ఇప్పుడు శాస్త్రంలో ఏంచెప్పారో చూద్దాం. ఆపస్తంబమహర్షి చెప్పిన గృహ్య సూత్రం ప్రకారం - 'దశమ్యాముత్థితాయాగ్ స్నాతాయాం పుత్రస్యనామ దధాతి'. పది రోజుల పురుడు అయిన తర్వాత పదకొండవరోజున ఉదయం పురుటి స్నానం అయిన తర్వాత నామకరణం చేయమన్నారు. పేరు పెట్టటం అంటే మనం పిల్లవాడిని పిలిచే పేరు మాత్రమే కాదు.

"మాసనామ, నక్షత్రనామ, వ్యవహారికనామానిచలిఖిత్వా" అంటే ప్రతివారికి 1) మాసనామము 2) నక్షత్రనామము 3) వ్యవహారనామము, అని మూడు పేర్లు ఉంటాయి. అందులో మొదటిది మాస నామము- అంటే శిశువు జన్మించిన మాసాన్ని బట్టి ఒక పేరు పెట్టాలి. దాన్ని మాసనామము అన్నారు. ఆయా మాసాల్లో పుట్టిన బాల, బాలికలకు పేర్లు ఈ విధంగా పెట్టాలి.

**మాసనామ వివరము**

| మాసము | బాలుడు | బాలిక |
|---|---|---|
| చైత్రము | కృష్ణ | భూమిః |
| వైశాఖము | అనంతః | కళ్యాణి |
| జేష్టము | అచ్యుతః | సత్యభామా |
| అషాఢము | చక్రీ | పుణ్యవతీ |
| శ్రావణం | వైకుంఠః | రూపవతీ |
| భాద్రపదం | జనార్ధనః | ఇందుమతీ |
| అశ్వయుజము | ఉపేన్ద్రః | చంద్రావతీ |
| కార్తీకము | యజ్ఞపురుషః | లక్ష్మీ |
| మార్గశిరము | వాసుదేవః | వాగ్దేవీ |
| పుష్యము | హరిః | పద్మావతీ |
| మాఘం | యోగీశః | శ్రీదేవి |
| ఫాల్గుణం | పుండరీకాక్షః | సావిత్రీ |

తర్వాత రెండోది నక్షత్రనామము. అంటే ఏ నక్షత్రంలో పుడితే ఏపేరు పెట్టాలి. ఇది కూడా అందరూ పిలిచే పేరు కాకూడదు. ఎందుకంటే, "నక్షత్రనామచ నిర్దిశతి-త్రద్రహస్యం భవతి" అని చెప్పారు. అంటే నక్షత్రనామం అంటే కుప్తంగా మన నక్షత్రం రహస్యంగా ఉంచుకోవాలిట. ఎందుకంటే మన నక్షత్రం తెలిస్తే మన జాతకం తెలిసినట్లే!

అశ్వనీ, భరణీ ఈ విధంగా నక్షత్రాలు స్త్రీలింగ నామాలు. కాబట్టి ఆయా నక్షత్రాల్లో పుట్టిన ఆడపిల్లలకు ఆ నక్షత్రాల పేర్లే నక్షత్రనామంగా పెట్టాలి. మగ పిల్లలకు ఈ క్రింద చూపిన విధంగా పెట్టాలి.

ఇందుకు ప్రమాణము:

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES



FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE
PROFESSIONAL * PERSONAL**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

"రో, రే, మ, మ్రు, జ్యే, చిషు వృద్ధిరాదౌ
ఫాత్పేచ వాంత్య శ్రవశాశ్వయుక్షు
శేషేషు నార్ర్యోః కపర స్వరోంత్య
స్యాపోర్వరదీర్ఘ స్వవిసర్గ ఇష్టః"

'యాజుష పూర్వప్రయోగచంద్రికా'

| **నక్షత్రము** | **నక్షత్రనామము** |
|---|---|
| అశ్వని | అశ్వయుక్ / అశ్వయుజః |
| భరణి | అపభరణః / ఆపభరణః |
| కృత్తిక | కృత్తికః |
| రోహిణి | రౌహిణః |
| మృగశిర | మార్గశీర్షః |
| ఆర్ద్ర | ఆర్ద్రకః |
| పునర్వసు | పునర్వసుః |
| పుష్యమి | తిష్యః |
| ఆశ్లేష | ఆశ్రేషః |
| మఘ | మాఘః |
| పుబ్బ | పూర్వఫల్గునః |
| ఉత్తర | ఉత్తరఫల్గునః |
| హస్త | హస్తః |
| చిత్త | చైత్రః |
| స్వాతి | స్వాతిః |
| విశాఖ | విశాఖః |
| అనూరాధ | అనూరాధః |
| జ్యేష్ఠ | జ్యేష్ఠః |
| మూల | మూలకః |
| పూర్వాషాఢ | పూర్వాషాఢః |
| ఉత్తరాషాఢ | ఉత్తరాషాఢః |
| శ్రవణం | శ్రావణః |
| ధనిష్ఠ | శ్రవిష్టః |
| శతభిషం | శతభిషక్ / శాతభిషజః |
| పూర్వాభాద్ర | పూర్వప్రోష్ఠపాదః |
| ఉత్తరాభాద్ర | ఉత్తరప్రోష్ఠపాదంః |
| రేవతి | రైవతః |

ఇక చివరిగా ప్రధానమైనది, అందరూ పిలిచే పేరు 'వ్యవహార నామము'. మగపిల్లలకు - 2, 4, 6 ఆడపిల్లలకు 1, 3, 5 అక్షరాలతో పేరు పెట్టమన్నారు. ఉదాహరణకు: రమేష్ అనేది 2 అక్షరాలక్రింద వస్తుంది. (ష్ అనేది అర్థాక్షరం కాబట్టి లెక్కలోకి తీసుకోవలిసిన అవసరం లేదు) 'సు' కాని, 'శ్రీ' కాని అనే అక్షరం పేరు మొదట వచ్చినట్లయితే అప్పుడు అక్షరనియమం పాటించనవసరం లేదు. ఉదాహరణకు ఆడపిల్లలు సులోచన, సుహాసిని ఈ విధంగా సరి అక్షరాలైనప్పటికీ పెట్టవచ్చు.

మరి పిల్లలకు ఏ పేర్లు పెట్టాలి, ఏపేర్లు పెట్టకూడదు అంటే - ఋషులపేర్లు, దేవతలపేర్లు, తాత ముత్తాతల పేర్లు పెట్టుకోవచ్చు. నదుల పేర్లు, నక్షత్రాలపేర్లు, వృక్షాలపేర్లు, పర్వతాలపేర్లు పెట్టకూడదు. అంటే, గంగ, కావేరి, అనూరాధ, రేవతి ఈ విధమైన పేర్లు పెట్టకూడదు. ఈ నిబంధనలు చూసుకుంటూ మన పిల్లలకు వ్యవహారనామం అంటే పిలిచే పేరు మనకి కావలిసిన విధంగా పెట్టుకోవచ్చు. అందుకనే మన పేర్లు గాని, మన పెద్దల పేర్లు గాని ఒకసారి మననం చేసినట్లయితే మనకి తెలిసేది వాళ్ళు నక్షత్రాలబట్టి పెట్టలేదు, తాత, ముత్తాతల పేర్లు, దేవతల పేర్లే పెట్టారు అని.

మొత్తం మీద సారాంశం ఏమిటంటే ప్రతివారికి మాసనామము, నక్షత్రనామము, వ్యవహారనామము అని మూడు పేర్లు ఉంటాయి. ఉదాహరణకు, మే 20, 2007 ఆదివారం రాత్రి 10 గంటలకు పుట్టిన బాల, బాలికల నామాలు ఈ విధంగా ఉంటాయి.

| | **బాలుడు** | **బాలిక** |
|---|---|---|
| మాసనామము | అచ్యుత్ | సత్యభామ |
| | (జ్యేష్ఠ మాసంలో పుట్టినందువలన) | |
| నక్షత్రనామము | పునర్వసుః | పునర్వసూ |
| | (పునర్వసు నక్షత్రంలో పుట్టినందువలన) | |
| వ్యవహారనామము | శ్రీరాఘవ | శ్రీదేవి |
| | (ఎవరికి ఇష్టమైన పేరు వాళ్ళు పెట్టుకోవచ్చు) | |

(ఈవ్యాసం గురించి మీ అభిప్రాయాలు గాని, ఇంకా ఏమైనా సమాచారం కొరకు వ్యాసకర్తను "marthisastry@hotmail.com" ద్వారా సంప్రదించగలరు)

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

## I See my Mother Coming through my Daughter

Partitioning my hair,
for my mother
was like drawing a straight line
on my head.
Smiling affectionately,
tapping slightly, with her
nail-tipped fingers on the parted line and
would imprint a kiss,
With such an unfathomable love
only a mother can give.
Every morning the same ritual
before I went to the school.
Where are you, my dear mother?
May I see you
At least once?

As my long hair
falling on the brow and
poking the eye lids
my mother's soft hands
would instantly push up
the greasy sweaty hair,
when I came home from the
after-school games

Whenever I look in the mirror to comb my hair,
I see smiling mother standing behind
touching my neatly combed and oiled head
with her soft palms.

As I touch my darling daughter's hair
I too stamp a kiss
On the pretty little head of hers and
play drum beat music on
her head with my fingers,
hilariously laughing.
Padma who was named after my mother,
looks at my innocent prank, and
smiles at me in amusement
for the silly childishness.

Whenever my daughter smiled
I could see my mother
coming out of Padma
in her natural presence, and
awaiting to plant a kiss on my hair , and
would readily run her slender fingers
on my coconut head.

-- Dr.S.V.Rama Rao

This page is sponsored by
**COSMIC Stone & Tile Outlet**
Warehouse Outlet – Factory Direct to You
Open Saturday 10 AM – 2 PM
475 Jersey Ave
New Brunswick, NJ 08901
Phone: 732-828-0100
Fax: 732-828-6162
E-mail: sales@stoneandtileoutlet.com
www.stoneandtileoutlet.com
Your one-stop shop for all of your floor & wall needs at warehouse outlet prices.
Granite – Marble – Porcelain – Slate – Ceramic – Onyx – Travertine – Tumbled Stones – Jerusalem Gold
Large inventory of slabs and tiles - 50,000 sq. ft. warehouse - 2000 sq. ft. showroom – hundreds of colors and styles

# పుస్తకావిష్కరణ

— భావరాజు భారతి

## ఎవరికివారే

ఒంటెల్ని ఎందుకు సృష్టించావో
అర్థం అయింది
విస్తృతమైన ఇసుక ఎడారులుఎందుకో
అర్థం అయింది
ఇసుక తుఫానులెందుకు
ఒంటెల కాలిగుర్తుల్ని ఎందుకు చెరిపేస్తాయో
కనుక్కున్నా
నీ మాయా సృష్టిలో - ఎక్కడైనా
ఎవరికి వారే - అని తెలియచెప్పడానికేనని
అర్థం అయింది
నా అంతర్నేత్రమెన్నడూ మూసుకోకుండా
ఒంటె కంటి పొరల్లాంటి
రహస్య ఎడారి ఓడ నావిగేషనల్ నేర్పు
నేర్చుకోమని తెలియచెప్పడానికేనని
అర్థం అయింది
ఇక నాకు వేరే నిఘంటువులతో పనిలేదు
పుస్తక భాండాగారాలెన్ని వున్నా
జీవిత సత్యాలని కంఠోపాఠం చేసినా
అర్థం లేదని తెలిసింది
కావలసినది స్ఫురణే...
ధారణా కాదు చదువూకాదు అని
అర్థం అయింది
ఈలోకంలో
ఎవరికి వారే - యమునా తీరే! ***

ఇది **"ఆశ నా ఆధార రేఖ"** - ఇందిర కొల్లి కవితల సంపుటిలోని ఒక కవిత.

మే 6, 2007 తేదీన శ్రీమతి కె.రామలక్ష్మిగారు ఇందిర కవితలని సంకలనం చేసి, పుస్తకరూపంలో మనకందించారు. అందమైన ముఖ చిత్రం శ్రీ బాపు గారు వేశారు. **"ఆశ నా ఆధార రేఖ"** ఇందిర జీవితంలో చివసారిగా రాసిన కవితల సంపుటి.

దగ్గర బంధువులు, స్నేహితులు 25 మంది కొల్లి మురళిగారింట్లో సమావేశమయ్యారు -- ఆరోజు మురళిగారు అతిథులను ఆహ్వానించగా, భావరాజు మూర్తిగారు సభకు అధ్యక్షతను వహించారు. ఇందిరని పరిచయం చేశారు. శ్రీ పరిణం శ్రీనివాసరావు గారు పుస్తకావిష్కరణ చేశారు. తరువాత కవి శ్రీ తమ్మినేని యదుకుల భూషణ్‌గారు ఇందిర కవితల్ని కొన్ని చదివి వాటిని విమర్శించారు. కొల్లి అపర్ణ, అమ్మ ఇందిర ఇంగ్లీషులో రాసిన కవితలు చదివింది. శ్రీమతి భావరాజు భారతి క్లుప్తంగా ఇందిర కవితల గురించి కొందరు ప్రముఖ రచయితల అభిప్రాయాలు చదివారు. శ్రీమతి వైదేహి శశిధర్ ఇందిరపై వ్రాసిన వ్యాఖ్యను శ్రీ కలశపూడి శ్రీనివాసరవుగారు చదివి, తరువాత వారి చివరి మాటలతో సభను ముగించారు.

తెలుగు కళా సమితి సభ్యురాలిగా తెలుగు జ్యోతిలో ఇందిర కవితలు మనకు పరిచయమే. జూన్ 4, 2004 తేదీన ఇందిర ఈ ఆఖరి రచనలను మనకు వదలి వెళ్ళిపోయింది. ***

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***



## Srinivas S. Vasireddi M.D., FACP

**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**

**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

# "ఏడ్" పెళ్ళికి అడ్డేమిటీ?

- డాక్టర్ సుదర్శన్ రాజ్, టొరొంటో, కెనడా

**పాత్రలు:** శ్రీనివాసరావు: 45 సం. వయస్సు, బాంక్ మేనేజర్. లలిత: 42 సం. వయస్సు. కొంచెం లావుగా ఉంటుంది. పాత సినిమాలో "సూర్యకాంతం" మాట్లాడినట్లు మాట్లాడుతుంది. అమాయకురాలు. దైవభక్తెక్కువ. ఇంగ్లీషులో కొన్ని పదాలు అర్ధమౌతాయి కాని మాట్లాడలేదు. వెంకటశాస్త్రి: 60 సం. వయస్సు. కోర్టు గుమాస్తా. పెళ్ళిళ్ళపేరయ్య. చిన్న కొప్పు. దానిమీద పిలక. విభూతి పెండికట్లు. కుంకం బొట్టు. లాల్చి, పంచ ధరిస్తాడు. రవి: 15 సం. వయస్సు. శ్రీనివాసరావుగారి చిన్న కొడుకు. హైస్కూల్లో చదువుతున్నాడు. మంజుల: శ్రీనివాసరావుగారి కూతురు. (ఈ నాటికలో రానవసరం లేదు) ఏడుకొండలు: 29 సం. వయస్సు. శ్రీనివాసరావుగారి పెద్ద కొడుకు.

**సీను:** శ్రీనివాసరావుగారి ఇల్లు. హాల్లో ఒక ప్రక్క చిన్న టేబులు, రెండు కుర్చీలు. మరోమూలగా వేంకటేశ్వరస్వామి, పద్మావతుల పటం ముందు లలితమ్మగారు రెండు అగరువత్తులు వెలిగించి ధూపం వేస్తుంటుంది. ఒక పళ్ళెంలో పళ్ళు, కాసిని పువ్వులు, గ్లాసులో నీళ్ళు ఉంటాయి. వేంకటేశ్వర స్వామి వారి మీద పాట పాడుతూ ఉంటుంది.

"వేంకటాచల నిలయం, వైకుంఠపురవాసం,
పంకజానేత్రం, పరమ పవిత్రం,
శంఖచక్రధరం, చిన్మయరూపం!! వేంకటా. . . ."

అంటూ పురందరదాసుని కీర్తన పాడుతూ ముగించబోతుంటుంది.

పాట చివర్లో శ్రీనివాసరావు, వెంకటశాస్త్రితో వచ్చి, చడీచప్పుడు లేకుండా నిల్చుని, పాటకాగానే. . . .

శ్రీని: లల్లీ! లల్లీ!

లలిత: (వెనక్కి తిరిగి చూడకుండానే) "ఎన్నిసార్లు చెపానండీ? నన్ను 'లల్లీ, పిల్లీ' అని పిలవద్దని? (అంటూ వెనక్కి తిరుగుతుంది) శాస్త్రిగార్ని చూసి . . . (నాలిక కొరుక్కుని) "ఎప్పుడొచ్చా రన్నయ్య గారూ? అనకాపల్లిలో అందరూ కులాసాయేనా?

వెంక: ఇప్పుడే బస్సు దిగి వస్తుంటే మీ శ్రీవారు కూరల సంచీతో కనబడ్డారు. అయనతోబాటే వచ్చేశాను. లల్లమ్మా ఎంత బాగా పాడేవమ్మా? వేంకటేశ్వరస్వామి ప్రక్ష్యమైనట్లే ఉంది.

లలిత: అదిగో మీరు కూడా లల్లమ్మా! బుల్లెమ్మా! అంటారు.

వెంక: ఏదో మీ ఆయన పిలుస్తూ ఉంటే నాకూ అలవాటైపోయింది.

లలిత: ఇంతకీ మా 'మంజుల'కేమైనా సంబంధం తీసుకొచ్చేరా?

వెంక: ఒక్క మంజులకేమిటమ్మా? మీ ఏడుకొండలకి కూడా తీసుకొచ్చేశాను. ఇంతకూ మంజుల పదవతరగతి కాదూ చదువుతోంది?

లలిత: అవునన్నయ్యగారు. ముందు సంబంధం వివరాలు చెప్పండి. అబ్బాయి ఒడ్డూ, పొడుగూ, బాగుంటాడా? ఏంచదివేడు? ఏంచేస్తున్నాడు?

వెంక: అబ్బాయి పేరు సోమసుందరం. అంతా అతన్ని 'సోమ్స్' అంటారట. హైదరాబాదులో ఆర్నెల్లు కంప్యూటర్ కోర్స్ తీసుకొని అమెరికాలో ఉన్న 'ఓహియో' ఐ.టి. లో పనిచేసి, ప్రస్తుతం కెనడాలో ఉన్న "ఒట్టావ'లో పనిచేస్తున్నాడుట.

లలిత: ఐ.టి. అంటే ఇన్ కమ్ టాక్స్ ఆఫీసరా?

వెంక: లల్లమ్మా, ఐ.టి. అంటే. . . అంటే. . . కంప్యూటర్లకి సంబంధించిన పని.

శ్రీని: ఈ మధ్య చాలామంది 'ఐ.టి.'వాళ్ళని 'పీ.టి.'కి పొమ్మన్నారుటగా? (తనకి కాస్త తమిళం వచ్చన్న పోజులో).

వెంక: 'పీ.టి.'కా?

శ్రీని: అవునండీ. . . తమిళంలో 'ఇంటికని'.

వెంక: భలేవాడివయ్యా! నేనిప్పుడు చేస్తున్నాడని చెప్పేనా? చేసేవాడుట అన్నాను. అందుకనే 'ఒట్టావా' వచ్చేశాడు.

లలిత: అయితే ప్రస్తుతం ఏం చేస్తున్నాడు?

వెంక: మన దేశంలో ఉన్నప్పుడు పెట్రోలియం ఇంజనీరింగు చేసేడుట. ప్రస్తుతం అక్కడ 'గాస్ స్టేషన్' కి మేనేజరుట. అంటే. . . వచ్చేపోయే ప్రతి కారుకీ ఇతడే పెట్రోలు పొయ్యాలి. లేకపోతే ఏ ఒక్క కారూ ఒక్క అంగుళం కూడా కదలదుట.

లలిత: అబ్బా! అంత మంచి ఉద్యోగమా?

శ్రీని: (భార్యవైపు చూసి) వెర్రిమొఖమా! పెట్రోలు పోసేవాడే!

వెంక: శ్రీనివాసంగారూ! మీరు ఒక్క క్షణం ఆగండి. (ముక్కు పొడుం డబ్బాలోంచి పొడుం తీసి, బర్రున పీలుస్తూ) జీతం బాగానే వస్తుందిట. అబ్బాయి పొడవు 5'-5". చామన ఛాయట. అయినా లల్లమ్మా, రంగూ పొడుగూ ఉంటే కొరుక్కుతింటామా? డబ్బు బాగా సంపాదిస్తున్నాడు. ఇప్పుడు మనం కాదంటే, గద్దలు తన్నుకుపోయినట్లు ఎంతోమంది కాచుకు కూచున్నారు, తన్నుకుపోవటానికి.

లలిత: ఇంతకీ ఎవరబ్బాయీ?

వెంక: శంకరయ్యగారబ్బాయి.

లలిత: వారింటిపేరు?

వెంక: 'తిక్కా'వారు.

లలిత: అంటే, తిక్క శంకరయ్య గారబ్బాయన్నమాట! అయితే వారిదేవూరు?

వెంక: అసలు వారిది 'పీకలేరూ', ప్రస్తుతం వారిది 'దువ్వ' మ్మా.

లలిత: అవేం వూళ్ళన్నయ్యగారూ, పేర్లు విచిత్రంగా ఉన్నాయి?

వెంక: అవి రెండూ గోదావరి జిల్లాల్లో ఉన్నాయి. శంకరయ్యగారు 'సోమ్స్' ఏమీ కట్నం తీసుకోడంటున్నాడు, అని చెప్పారు.

లలిత: పేరయితే తిక్కశంకరయ్యగారు కాని, పాపం చాలా ఉదాత్తులన్నమాట.

వెంక: అవునవును. కానీ, ఆడపడుచు లాంఛనాలక్రింద, చెరో ఆడపడుచుకి, అరలక్ష అమెరికన్ డాలర్లు, అబ్బాయికి 'లెక్సస్' కారూ ఇస్తే చాలుట. వియ్యపురాలికి, వియ్యంకుడికి తగిన హోదాలో మర్యాద చేస్తే చాలుట.

లలిత: ఏమిటేమిటీ? అమెరికన్ డాలర్లే? ఎలాగ తెస్తాము మేము, విశాఖపట్నంలో ఉండి? రూపాయలైతే ఎలాగో తంటాలు పడతాము.

వెంక: రూపాయకు విలువేముందమ్మా! ఐనా మీ అబ్బాయి ఏడుకొండలు అమెరికాలోనే ఉన్నాడుగా! డాలర్లకి లోటేమిటీ?

శ్రీవి: వాడిదగ్గర అన్ని డాలర్లెక్కడుంటాయండీ? 'ఫెలోషిప్' మీద చదువుకుని ఉద్యోగంలో చేరి నాలుగు నెలలే కదా అయ్యింది?

వెంక: 'వీసా' కార్డు లో తీసుకొని తర్వాత మెల్లిగా తీర్చొచ్చుకదాండీ? (లలితవైపు తిరిగి) లల్లమ్మా! నేను చెప్పవలిసింది చెప్పాను. మాంఛి సంబంధం. ఛాన్స్ ఒదులుకోకండి. ఇంతకీ ఏడుకొండలు ఎక్కడ పని చేస్తున్నాడు?

శ్రీవి: 'సోషియాలజీ' లో M.A. చేసి వాషింగ్టన్ లో H.R. లో పని చేస్తున్నాడు.

వెంక: అంటే hourly rate మీద పనిచేస్తున్నాడా?

శ్రీవి: అబ్బే! కాదండీ! human resources లో. ప్రెసిడెంట్ బుష్ నుంచి చప్రాసీ దాకా - వాళ్ళ జీతాలు మావాడి చేతిమీదే వెళ్ళాలిట.

వెంక: అబ్బా! అయితే అమెరికన్ డాలర్లకి లోటేమిటి? కొంచెం మంచినీళ్ళిప్పిచ్చుండమ్మా! గొంతుకెండిపోతొంది. మళ్ళీ గంటలో బస్సుకి అనకాపల్లి వెళ్ళిపోవాలి.

లలిత: అయ్యో! నాతెలివి మండిపోనూ! మిమ్మల్ని మంచినీళ్ళయినా అడగలేదు పెళ్ళిమాటల్లో బడి. కాఫీ తెస్తానన్నయ్యగారు, వెళ్తానంటారేమిటి? భోజనం చేసివెళ్దురుగాని. (లలితమ్మ ఇచ్చిన కాఫీ బర్రున చప్పుడుచేస్తూ తాగుతూంటాడు వెంకటశాస్త్రి).

లలిత: అబ్బాయికి సంబంధం ఏమీ చూడలేదా అన్నయ్యగారూ?

వెంక: ఎందుకు చూడలేదూ! ఇది విదేశీ సంబంధం. తండ్రి తెలుగాయనే! Mr. Pikey లేదా Mr. లేకుండా P.K. అంటారు. అసలు వారింటిపేరు 'పిచ్చికోడేటి' దాన్ని P.K. గా మార్చి రానురాను Pikey గా అయిపోయింది. ఎప్పుడో ఇంగ్లండులో Middlesex లొ స్థిరపడ్డారు.

శ్రీవి: ఏమిటండోయ్ శాస్త్రిగారూ, sex, middlesex అంటున్నారు? (ఒక జోక్ వేశాడు)

వెంక: 'మిడిల్ సెక్స్' అంటే ఇంగ్లండులో ఒక జిల్లా లాంటిది - మన విశాఖపట్నం జిల్లా లాగ. అక్కడమ్మాయినే పెళ్ళిచేసుకొని. . .

లలిత: అంటే దొరసానమ్మని?

వెంక: అన్నమాటే. వారమ్మాయే పెళ్ళికూతురు. అమ్మాయి పేరు 'సూసన్'. ప్రస్తుతం 'మాంచెస్టర్'లో చదువుతోందిట.

శ్రీవి: (ఛాతీ విరుచుకుంటూ)- 'మాంఛెస్టర్' లో చదువుతోందా?

లలిత: అబ్బా! ఏమిటండీ? వెధవపేర్లూ! Middlesex, Manchester. అయినా ఏంచదువుతోంది?

వెంక: M.A. Literature ట. Pikey గారికి తెలుగు మీద వ్యామోహం పోక అమ్మాయిని తెలుగు అబ్బాయికే ఇచ్చి వివాహం చెయ్యాలని ఉందిట.

లలిత: కట్నమెంతిస్తారు? అమ్మాయి బాగుంటుందా?

వెంక: అక్కడివాళ్ళని కట్నాలడగకూడదు.

లలిత: అయితే మాకెందుకీసంబంధం? ససేమిరా వద్దు. మాకు కాబోయే కోడలు కనీసం తెల్లగా ఉండాలి. అమెరికాలో ఉన్నవాడికి కట్నం లేకుండా ఎలా పెళ్ళి చేస్తామండీ? కనీసం పది లక్షల రూపాయలైనా కట్నం లేకుండా ఎలా? అమ్మాయి బి.ఎ. అయినా పాసైఉండాలి. భరత నాట్యం, కూచిపూడి లాంటివి రావాలి. బాగా పాడగలగాలి. అత్తమామలని గౌరవించేదిగా ఉండాలి. మంజు ఒకర్తే కదా మాకు ఆడపిల్ల. దానికి ఆడపడుచు లాంఛనాలు, మాకు హోదాకు తగ్గట్టుగా ఇవ్వాలి. మాకు వీళ్ళూ, వాళ్ళూ పనికిరారు. మనకులం వాళ్ళే కావాలి. అటువంటి సంబంధం ఉంటే మాట్లాడండి అన్నయ్యగారు.

వెంక: లల్లమ్మా! ఈ రోజుల్లో కూడా కులం, గోత్రం అని కూర్చొంటే ఎలాగ తల్లీ! ఏదో కాస్త సర్దుకోవాలి.

శ్రీవి: శాస్త్రిగారూ! వీధి చివర కొట్లో కొంచెం నెయ్యి, పెరుగు కొనుక్కుని వస్తాను. మీరు లల్లీతో మాట్లాడుతూ ఉండండి.

వెంక: వెళ్ళిరండి.

(శ్రీనివాసరావు బయటకు వెళతాడు. ఇంతలో రవి e-mail

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES


ఉత్తరంతో ప్రవేశిస్తాడు.)

రవి: అమ్మా! అన్నయ్య e-mail పంపేడే

లలిత: తెలుగులో రాసి పోస్టులో వస్తే ఉత్తరం పదిసార్లు చదువుకుందును. ఈ కంప్యూటర్లు వచ్చి మా ప్రాణాలు తీస్తున్నాయి. ఈ-మెయిలు, ఆ-మెయిలు అంటూ. అయినా చదువు బాబూ.

రవి: Hey! Guys! HowD? I am O.K. Mom! You bored me on the phone about my hooking up with some girls. Don't bother. I am very happy here. I have several friends. They are also happy guys. John has moved in with me recently. Just like John, I got my right ear pierced. Very cool. Isn't it? I have a goatee. My hair style is awesome. You can't recognize me. Recently, there was a big procession. All people are happy except one or two odd guys. I also took part in it. It went happily. Bye! - - With Love, ED

లలిత: నాకు పూర్తిగా అర్థం కాలేదు, రవీ. అంతా happy, happy - అర్థమైంది. మళ్ళీ చదువుతూ తెలుగులో చెప్పు నాన్నా.

రవి: హలో! అందరూ ఎలాగున్నారు? నేను O.K. గా ఉన్నాను. అమ్మా! నువ్వు ఫోన్‌లో మాట్లాడినప్పుడు పెళ్ళి గురించి నన్ను bore చేసావు. నన్ను వత్తిడి చెయ్యొద్దు. నేను చాలా happy గా ఉన్నాను.

లలిత: అమ్మ, మానాయనే! నువ్వు మాకు happy గా ఉండటమే కావాలి.

రవి: నాకు చాలా మంది స్నేహితులున్నారు. వారందరూ happy గా ఉండేవారే. 'జాన్' నాతోటి move అయ్యేడు.

లలిత: అదేమిటీ? move అవడమేమిటి?

రవి: అంటే room mate గా వచ్చేడన్నమాట. జాన్ లాగ, నాకుడి చెవికి బంగారపు పోగు కుట్టించుకున్నాను.

లలిత: ఏడేళ్ళకి వడుగు చేసి చెవులు కుట్టించి, బంగారపు పోగులు పెట్టిస్తే, పది రోజుల్లో పీకిపారేశాడు. ఇప్పుడైనా సగం బుద్ధొచ్చింది. ఒక చెవైనా కుట్టించుకున్నాడు.

రవి: అమ్మా! నీవెంత అమాయకురాలివమ్మా! పూర్తిగా చదవనీ. very cool చల్లగా ఉంది, మంచు పడుతోందనుకుంటాను.!

లలిత: ఆ తర్వాత?

రవి: goatee ఉంది.

లలిత: అంటే?

రవి: మేక గడ్డం లాంటి గడ్డం. ఈమధ్య మాఊళ్ళో ఊరేగింపు జరిగింది. చాలా happy గా జరిగింది. మేమంతా happy గా ఉన్నాము. మేమంతా happy people.

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

*************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA
Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


లలిత: అంతకంటే కావల్సిందేముంది? అందరూ happy గా ఉండటమే కావాలి. (వెంకటశాస్త్రిగారివైపు తిరిగి) అంతేనా అన్నయ్యగారూ?

వెంక: (ఏమీ మాట్లాడడు)

రవి: నీకింకా అర్థం కాలేదా అమ్మా? అన్నయ్య. . . అన్నయ్య. . . (ముఖం ప్రక్కకు తిప్పుకొని) చాలా happy గా ఉన్నాడమ్మా. నీకెలా చెప్పాలో?

లలిత: అంటే?

రవి: (ఉత్తరం పూర్తి చేస్తూ) మరి ఉంటా. Ed.

లలిత: ఎడ్డా గొడ్డా? ఏడుకొండలెక్కి దిగిన వారం రోజుల్లో కడుపున పడితే 'ఏడుకొండల'ని ముచ్చటగా పేరు పెడితే. 'ఎడ్' ట 'ఎడ్'. వీడికి బొత్తిగా మతి పోయింది. హెయిర్ స్టైల్ మార్చేడుట. జులపాలు పెంచేడో! గుండు కొట్టించేడో! మేక గడ్డంలో 'గోటీ'ట 'గోటీ'.

వెంక: లల్లమ్మా! వెళ్ళొస్తానమ్మా! బస్సుకి టైం అవుతోంది.

లలిత: మరి, భోజనం?

వెంక: భోజనం ఎక్కడైనా చేస్తా. వెళ్ళొస్తా.

లలిత: అన్నయ్యగారూ! మరి సంబంధం?

వెంక: లల్లమ్మా! మీ Ed కి పెళ్ళెందుకు? రూం మేట్ జాన్ ఉన్నాడుగా. ఏడుకొండలికి ఆడపిల్లలెందుకు?

లలిత: (ఏడుస్తూ) ఒరే! ఏడుకొండలూ! మా పరువు తీసేశావురా! ఆడపిల్లే అఖ్ఖర్లేదురా! కనీసం ఏదో ఒక ఆడపురుగునైనా పెళ్ళిచేసుకోరా! ఏడుకొండలస్వామీ! నీ పేరు పెట్టినందుకు మాకిదా శిక్ష?

శ్రీని: (ప్రవేశిస్తూ. . .వెంకటశాస్త్రిగారిని చూసి) - ఏమైంది? లల్లి ఎందుకేడుస్తోంది?

వెంక: ఏం లేదు. నేను వెళ్ళాలి. (ఎడ్)పెళ్ళికి అడ్డెందుకొచ్చిందా? అని వాపోతోంది. అంతే. కొంచెం సేపుంటే ఆవిడే సర్దుకుపోతుంది. వెళ్ళొస్తా శ్రీనివాసరావుగారూ! - తెర మూయబడుతుంది -

ఇందులో ఉపయోగించిన పాత్రలు ఎవరినీ (ముఖ్యంగా తెలుగువారిని) ఉద్దేశించి వ్రాసినవి కావు. మా అబ్బాయి 'ఫారిన్' లో పెళ్ళి చేసుకున్నాడంటే వధువు ఆడపిల్లేనా? అనే రోజులు.

*****************************************

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# సరసకామేశం

-- సాయిలక్ష్మి, Hamilton, OH

**శ్రీముఖి మాటలు....** సరసలో ఆలోచనలు రేకెత్తించాయి.... `తప్పా? తను చేసినది తప్పా? తప్పెలాగ అవుతుంది? `అని అనుకుంది ఒప్పులగుప్ప సరస. `తప్పు-ఒప్పులు ఫలితము మీద ఆధారపడి ఉంటాయి కదా! ఏ పని చేసినా ఆనందము ఇస్తేనే కదా చేసేది. తను కోరిన ఫలితము ఆనందమే కదా! తను ఆనందముగా ఉన్నప్పుడు తప్పు ఎలాగ అవుతుంది? అయితే అది స్వార్థము అవుతుందా? తనకి ఆనందం కలిగినపుడు అది స్వార్థము ఎలాగ అవుతుంది? సొసైటి (సంఘము) గురించి ఆలోచించాలసిన అవసరము తనకి లేదు. ఎందుకంటే ఆ సొసైటి తనకి గానీ, ఇంకెవరికైనా ఆసరా కావలసినపుడు ఆదుకుంటుందా? పైగా రాళ్లు రువ్వుతుంది. రాళ్ళు ఈ రోజుల్లో రువ్వడు కానీ చెవులు కొరుక్కుంటుంది? అది కూడా పోయింది. అయినా ఇప్పుడు సొసైటీ లో `ఎవరికి వారే యమునా తీరే` కదా! అలాంటప్పుడు తను ఎవరికి భయపడాలసిన అవసరము లేదు. సంజాయిషీ ఇవ్వక్కరలేదు. మరయితే శ్రీముఖి మాటలు.....

ఇంతలో ఆమె చేతికున్న వాచీ అలారం మ్రోగింది. బయటికి వెళ్ళాలసిన టైము అయింది. గబగబా షవరు కిందికి వెళ్ళింది. అయినా ఆమె ఆలోచనలు ఆగితేనా ......

`శ్రీముఖి మాటలు తనలో ఎందుకు అలజడిని, ఆందోళనను రేపాయి. నిజం ఎంత చక్కగా చెప్పింది. శ్రీముఖి ఎప్పుడూ అలాగే మాట్లాడుతుంది. నిజాన్ని కుండ బద్దలు కొట్టినట్లు చెబుతుంది, `నిజం నిష్ఠూరము` అన్నట్లు చాలామందికి కోపము వస్తుంది కానీ, నిజాయితి తో చెప్పిన మాటలు అవి. సత్యంలో స్వార్థము ఉండదు కదా! మరి ఎందుకు ఇంత ఆలోచించాలసిన అవసరము ఏర్పడింది? ఎక్కడో అంటే తనలో ఆమె భావము నిక్షిప్తంగా దాగి ఉందేమో? అందుకే ఆమె అన్న మాటలు తనని ఆలోచింప జేస్తున్నాయి? అంటే తనే అనుకుంటుందా తప్పు జేశానని? తప్పు అనుకుంటే కొంతైనా మనస్తాపం కలుగుతుంది కదా? తనకి తప్పు అనిపిస్తోందా? .....తనకి అలా అనిపించలేదా? ...నిజంగా అనిపించలేదా ?`అని తన్ను తాను ప్రశ్నించుకుంది సరస. ఇంతలో తలుపు చప్పుడైనట్లని పించింది. గబగబా బాత్రూము లోంచి బయటికి వచ్చి అద్దంలో చూసుకుంటూ డ్రెస్సు వేసుకుంటూ ....

సరసకు కామేశం తలపుకొచ్చాడు. ఒళ్ళంతా పులకించింది. అక్కడక్కడ మెరుస్తున్న నీటిబిందువులను చూసి చిరునవ్వు మెదిలింది సరస పెదవులలో. కామేశం ఆ బిందువులను మణులు, వజ్రాలు అదే జెమ్స్ లా వర్ణిస్తాడు తమకంగా. ఆ వర్ణన తలచుకుంటూ ....`కామేశం స్నానం చెయ్యగానే ఆ తడి తలను సరస దగ్గర కొచ్చి విదిలిస్తాడు `సరసా` అంటూ. ఆమె పచ్చని శరీరము మీద పడ్డ బిందువులను తాకుతూ పెదవుల మీదవి పగడాలని, కళ్ళ మీదవి పుష్యరాగాలని, ముక్కు మీదవి ముత్యాలని అని వర్ణిస్తాడు. ముఖం మీద ముఖం పెట్టి చెబుతుంటే ముద్దు ముద్దుగా తోసేస్తూ ఇంకా దగ్గరకు తీసుకుంటుంది సరస. ఇంకా మిగతా శరీర భాగాలపై బిందువులను పెదవులతో తుడుస్తూ చేసిన వర్ణనని అరుణ రంజిత ముఖముతో , దరహాసముతో శరీర గిలిగింతలతో తలచుకుంటూ తయారైంది సరస. చివరగా సెంటు స్ప్రే చేసుకుంటుండగా తలుపు మీద టకటకా శబ్దం. `కమిన్` అనగానే తలుపు తెరచుకుంది. జానవి నెమ్మదిగా లోపలికొచ్చింది.

జానవి జోళ్ళు వేసుకుంటున్న కూతురిని చూస్తూ ' `సరసా!.. ఆలోచించావా? ..అదే నేను చెప్పినది....` అన్నది. `అమ్మా! నీకు ఎన్ని సార్లు చెప్పను? మళ్ళీ మళ్ళీ అడక్కు. ` అని విసుగ్గా అని టకటకా చెప్పులు చప్పుడు చేసుకుంటూ క్రిందికి వెళ్ళిపోయింది. కూతురి ముఖవళికలు చూశాక `అలా అడిగి పొరపాటు చేశానా?` అని జానవి అనుకుంది. జానవి క్రిందికి వెడుతుండగా `నేను, కామేశం సాయంత్రము లేటుగా వస్తాము` అని సరస వెళ్ళిపోయింది. నిట్టూరుస్తూ జానవి సోఫాలో చతికిలబడింది.

`ఎందుకు ఈ పిల్లలు ఇలాగున్నారు? ఆలోచనలలో ఎంత మార్పు? చుట్టూ ఉన్న పరిస్థితుల వలనా? కానీ నిజంగా ఆలోచిస్తే వివేకంతో ఉన్నారేమో! అని అనిపిస్తోంది. తన కంటే ఆరాకులు ఎక్కువ చదివినట్టు గానే ఉన్నారు. ` అని అనుకుంటూ క్రితంరోజు గుర్తుకు తెచ్చుకుంది.

**...క్రితం రోజు:**

జానవిని సరస ఎయిర్ పోర్టు నుండి ఇంటికి తీసుకు వచ్చింది. `అమ్మా! నువ్వు రెస్ట్ తీసుకో. నేను సాయంత్రము వస్తాను` అని ఆఫీసుకు వెళ్ళిపోయింది. `ఏమీ తోచని అమ్మ ఇల్లు అలికినట్లు' జానవి ఇంట్లో ప్రతి అంగుళము పరీక్ష చేసింది. తరువాత మేడ మెట్లెక్కి రెండు గదులు చూసింది. ఒక గది సరసది. చాలా శుభ్రంగ ఉంది. మొదటనుంచి సరస అలాగే శుభ్రంగ పెడుతుంది. అసలు సరసను చూస్తేనే శుచికి, శుభ్రతకు మరో రూపములా అనిపిస్తుంది. ఇంకో గది కామేశంది. మగవాడి రూములా కాగితాలు, పుస్తకాలతో నిండి ఉంది. ఎక్కడ చూసినా కాగితమో, పుస్తకమో ఉన్నాయి. అందులో చూడాలసినదేమీ లేదని అనుకుంటూ మూడో గది తలుపు తెరిచింది. ఆశ్చర్యము, నిర్భ్రాంతత కలిసి జానవిని నిట్టనిలువుగా ఒక్కక్షణము నిలబెట్టేశాయి.

ఆ గది గులాబి రంగులో గులాబి పూల పరిమళముతో ఉంది. పలుచని తెరలు, గులాబీపూలతో అద్దకముతో నున్నాయి. ఓ మూల పెద్ద గాజు కుండీ లో తెల్లని గులాబీలు, గులాబి పూల దుప్పట్లతో మంచము ఉన్నాయి. ఆ మంచము మీద రెండు దిండ్లు న్నాయి. దాని మీద తీర్చి దిద్దిన అక్షరాలతో ఏదో వ్రాసి ఉంది. జానవి ఆ రెంటి మీద వ్రాసినది చదవగా ఆమె బుగ్గలు గులాబి వన్నె తిరిగాయి. పెదవుల మీద చిరునవ్వు. కానీ కొద్ది క్షణాలలో ఆమె ముఖము మాడి పోయింది. నిస్సహాయత, నిస్పృహలతో కిందకు వచ్చి నిద్రపోయింది.

సాయంత్రము సరస ఇంటికి త్వరగానే వచ్చింది. అమ్మ అలసి పోయిందనుకొని లేపకుండా తన పని తాను చూసుకుంటూ గదిలో కూర్చుంది. కాసేపటికి జానవి నిద్ర నుండి లేచింది. సరస రాలేదనుకొని కాఫీ కలుపుకొని సోఫాలో కూర్చుని ఉంది. రాఘవ గుర్తుకు వచ్చాడు. రాఘవని పెళ్ళి చేసికొన్నాక జానవికు ప్రేమ అన్నా పెళ్ళి అన్నా అసహ్యమే. రాఘవ అతి ప్రేమతో ఉక్కిరి బిక్కిరి అయింది. కట్టుకున్న చీర దగ్గర నుండి చేతికున్న గోళ్ళ రంగు కూడా అతను ఎంపిక చేసినవే కట్టుకొనాలి. తెల్లవారే సరికి మంచం పక్కన బట్టలన్ని పెట్టేవాడు. గాజులు, నగలు మాచింగ్ పెట్టేవాడు. ఎన్నో నగలు చేయించి రాత్రి పడకగదిలో అవన్ని అలంకరించే వాడు. మళ్ళీ జాగ్రత్తగా దాచేసే వాడు. `తన కి కూడా ఒక ఇష్టము ఉన్నది అన్నది `అతనికి అర్థము కాదు. తనకి ఏదైనా ఇష్టము అని బయటికి చెపితే ఆ చీర గానీ, నగ కానీ మళ్ళీ ఎక్కడా కని పించేది కాదు. అతనితో పాటు

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

ఉండాలిసిందే కానీ ఏమీ మాట్లడ కూడదు. పైగా అందరితో 'నాజానవి నా జాన్' అనే వాడు. పెళ్ళికి ముందు తను ఇచ్చి న భరత నాట్య ప్రదర్శన చూసి కావాలని ఏరి కోరి పెళ్ళి చేసుకున్నాడు. ఆ భరత నాట్యము ఇప్పుడు చిన్నప్పటి పురాణంగా అయిపోయింది. ఆట, పాట తెలిసి మాటకారి అయిన తాను మూగ అయింది. మొదట ఉద్యోగంలో ఉన్న రాఘవ తరువాత బిసినెస్ మాగ్నట్. అతని తో ఫోటోలు దిగటానికి తను. 'పిల్లాపీచు' వద్దంటూ గొడవ చేసే వాడు. ఏదో పొరపాటున 'సరస' కడుపున పడ్డది. సరసను బాగానే చూసేవాడే కానీ సరస ముందే జానవిని చులకన చేసేవాడు. అందుకని సరస పెద్దయ్యాక 'అమ్మా! జానవి! జానకి గా ఉండకు. జాకీ లా తయారవ్వు.' అని అంటుండేది. రౌతు కొద్దీ గుర్రము. కానీ తన కళ్ళాలు రాఘవ చేతిలో ఉండేవి. కాస్త ఒంట్లో నలతగా ఉంటే ఎంతో హంగామా చేసేవాడు. ప్రతిక్షణము తనని నిద్ర పోనీయకుండా అంటి పెట్టుకునేవాడు. అలసి ఆదమరచిన తనని 'ఎంత ప్రేమగా చూసుకుంటుంటే నిద్ర పోతావా?' అని గొణుగుడు. చివరికి డాక్టరు చెప్పుకొని ఏడిస్తే కొంత నయమయింది. ఆ ప్రేమ నించి ఎప్పుడు పారిపోదామా అని అనిపించేది. పెళ్ళి చేసుకున్నాక అంతకు ముందుండే స్వతంత్రము పోయేటప్పటికి తనకి పెళ్ళంటే అసహ్యము. రాఘవ మాట దాటితే చాలా అసహ్యంగా ప్రవర్తించే వాడు. కచ్చ అంతా తన శరీరము మీద చూపించే వాడు. ఈ బాధ కంటే మానసిక బాధ హాయి అని పించేది. మానసిక బాధ దాచుకోటానికి ఊహాలోకాన్ని సృష్టించుకొని అందులో ఉండి పోయేది. అందులో తను రౌతు. రాఘవ గుర్రము. ఆ గుర్రాన్ని ప్రేమించి, హింసించి ఆనందించేది. ప్రతిది హద్దులో ఉంటేనే ఆనందము.

రాఘవ హఠాత్తుగా గుండె పోటుతో మరణించాడు. ఆ మరణము తర్వాత ఏమీ తెలియని తను అతని బిసినెస్ చూసుకోవటము మొదలుపెట్టింది. ఇపుడు అది సక్రమంగా నడుస్తోంది. తనకి ఆత్మవిశ్వాసము, పని విలువ, ఇతరుల పై గౌరవము అర్థము అయ్యాయి. కాని తను ఒకతే కాదు. మగవాడి అహంకారఆక్షేపణలకు లొంగిపోవటము. ఎంతోమంది! డాక్టరుగా సంపాయించే కాంచనకు కానీ(పైసలు) కర్చు పెట్టే అవకాశము లేదు. సాఫ్ట్ వేరు ఇంజనీరు సులభ సంపాదించే యంత్రమై స్వంత ఇంటిలో అందరితో ఉంటూ వేరుగా నుండిపోయింది. తన అమ్మమ్మలు, బామ్మలు మగవాడి అజమాయిషిగా బలిఅయ్యారు అనుకుంటే ఈ కాలంలో చదువుకున్న ఆడవాళ్ళు, తెలివి గలవారు కూడా బతకలేక పోతున్నారు. ఎక్కడచూసినా విడాకులు, ఒంటరి బతుకులు. పెళ్ళి చేసుకోకుండా జంటబతుకులు. పిల్లలుంటే! ఆ ఊహ భరించలేక పోయింది. మరి తను సరస ను ఎందుకు సమర్ధించ లేక పోతోంది? అని జానవి తనని తనే ప్రశ్నించుకుంది.

కానీ మగవాడు లేకుండా మనుగడ సాధించ గలరా! ఎన్నిటికో మగవాడి ఆసరా కావాలి. సంఘములో మగా, ఆడ ఉంటేనే పనులు జరుగుతాయి. డామినేట్ లేక అజమాయిషీ చేసే ఆడవాళ్ళు సులభంగానే నెట్టుకొస్తున్నారు. నిజంగా మాట్లాడి తే తను కూడా ఈ బిసినెస్ లో సలహాలు, సంప్రదింపులు అన్ని మగవారితోనే. పైగా ఒక సంస్థ అధిపతి మగవారి మీద అజమాయిషి కూడా చేస్తుంది. అంటే ఇవన్ని మనుష్యుల స్వభావాల మీద, పరిస్థితుల పై ఆధార పడి నట్లే కదా అని అనుకుంది. ఇదివరకు ఎంతో మంది ఆడవాళ్ళు ప్రభుత్వాలనే ఏలారు కదా! మరి సరస? ....

ఇంతలో సరస 'అమ్మా! లేచావా' అంటూ వచ్చింది. 'అరె! సరసా నువ్వు వచ్చావా! నాకు తెలియనే తెలియదు. కాఫీ తాగుతావా?' అని అడిగింది. 'నో వే' అని సరస అమ్మ పక్కన కూర్చుంది. 'అమ్మా' పొద్దున గట్టిగా మాట్లడానేమో. సారీ! అని అంది. అలాంటప్పుడు తల్లిగా తను 'పరవాలేదు లేవే. మనలో మనకేమిటి' అని అంది. 'అయినా ఎందుకు అలాగన్నావు?' అని మళ్ళీ అంది. 'ఎక్కడ చూసినా, ఎవరితో మాట్లాడినా ఆడవాళ్ళు, మగవాళ్ళు బాధపడుతున్నరనే తెలుస్తోందమ్మా! పెళ్ళి చేసుకొని ఎందుకమ్మా అన్ని బాధలు?. అన్నది సరస. 'బాధలు అనేవి ఎన్నో రకాలు. కోరి తెచ్చి పెట్టుకునేవి సగమయితే, మిగతావి పరిస్థితులు, స్వభావాల తేడా'. అని జానవి అంది. 'నిజమే ! స్వభావము ఎలా తెలుస్తుంది? రెండేళ్ళు అతి గాఢ స్నేహము తో నున్న సంజన సడన్ గా మాట్లాడమే మానేసింది. పరిస్థితుల గురించి చెప్పలేము గదా ! 'అని అన్నది సరస. 'అయితే మరి ....!' అని జానవి అనబోతుంటే మధ్యలో సరస 'మళ్ళీ మళ్ళీ అడగక' అని 'పద. బయటికి వెడదాము' అని అంది. ఇద్దరూ కలసి బయటికి వెళ్ళిపోయారు.......

**ఈరోజు ....:** క్రితం రోజు గురించి జానవి ఆలోచిస్తుండగా కామేశం వచ్చి పూల గుత్తిని అందిస్తూ 'హాయ్ ఆంటీ. బాగున్నారా? కంఫ్ ర్ట్ గా ఉందా?' అని నవ్వుతూ అడిగాడు. మొహమాటంగా 'అంతా బాగుంది' అని అటూ ఇటూ చూస్తుంటే అతను 'సరసకు లేటవుతుంది. నేను స్నానం చేసి వస్తాను' అని ఫ్రిజ్ లోంచి ఒక డ్రింక్ తీసుకొని పైకి వెళ్ళాడు. జానవి ఏ ఆలోచన లేకుండా నిర్లిప్తంగా టీవి ఆన్ చేసింది.

**కామేశం ఆలోచన:** కామేశం షవరు బాత్ తీసుకొని మంచం మీద రెస్ట్ కోసము పడుకున్నాడు. ఏదో పుస్తకము చదువుతున్నాడు కానీ ధ్యాస దాని మీద లేదు. లేచి పచార్లు చేయటము మొదలు పెట్టాడు. అది అతనికి మనశ్శాంతి నివ్వలేదు. గబగబా కిందకి వచ్చి బయటికి వాకింగ్ కు వెళ్ళాడు. అతని ఆలోచనలు....... 'ఎందుకు ఆంటీ ముభావంగ ఉన్నది? ఇది ఇల్లుగా అనిపించలేదేమో! తనకి తన ఇల్లు అనిపించకపోతే అందరికి అలాగే అనిపిస్తుందా? అనుకుని ' తనకి ఒక బాధ్యత కావాలి. తన వాళ్ళు అన్నది కావాలి. ఎన్నో ఏళ్ళు హాస్టలు జీవితం లో ఉండి తన ఇల్లు, తన వారు కావాలి అని పిస్తుంది. అమ్మా, నాన్న, ఓ తమ్ముడు, ఓచెల్లి ఉన్నా తన వారంటూ లేదని పిస్తుంది. తనకి ఓ భార్య , ఆమె తనలో సగముగా ఉండి అన్నివిషయాలలో తనకి చేదోడు వాదోడుగా ఉంటే ఎంతో బాగుంటుందని పిస్తుంది. తన సంసార బాధ్యత అంతా తనే మోయాలని పిస్తుంది. భార్య చదువు సంధ్యలతో ఉద్యోగంలో ఉన్నా భర్తగా ఎన్నో చేయాలని పిస్తుంది. స్నేహితులతో ఎన్ని షేరు చేసికొన్నా ఏదో తెలియని వెలితి. ఆఫీసు తరువాత ఇంటికి వస్తే ఇది తన ఇల్లు కాదని పిస్తుంది. భోజనం తింటుంటే ఎవరైనా ఆప్యాయంగా పెడితే బాగుంటుందని అనిపిస్తుంది. అమ్మ, చెల్లి కొసరి కొసరి వడ్డించే వారు. నాన్న, తను అమ్మ లేనప్పుడు వండుకుంటే ఆయనే ప్రేమగా వడ్డించి తినమనే వారు. తను కూడా వారికి ప్రేమను పంచి పెట్టేవాడు. చెల్లి పెళ్ళయ్యాక అది పరాయిది అని అనిపిస్తుంది. భోజనమే కాదు ఎన్నో విషయాలలో తనకి తనవారు కావాలి. ఎన్నో విషయాలు సరసతో పంచుకున్న ఏదో దూరము తనని నిలువెల్లా దహించి వేస్తోంది. ఎంత చెప్పినా సరస ఎందుకు అర్ధము చేసుకోదు? ....సరస చాలాసార్లు తను కోరినట్లు చేస్తుంది. మరి ఎందుకు ఈ వెలితి? ....ఆహారము తిన్నట్లే శరీరపు కోరిక అంటుంది సరస. దాని కంటే మించినది ఆ కలయిక బంధంలో ఉంటుందంటే ఒప్పుకోదు. ...ఇవ్వాళ ఏదో తేల్చుకోవాలని లోపలికి వచ్చాడు కామేశం.

జానవి, సరస కింద టీవి చూస్తున్నారు . అందులో ఎవరిదో పెళ్ళి చూపిస్తున్నారు. తక్కున టీవి ఆపేశాడు. సరస కోపంగా చూసింది.




6, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 - 2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

'యు డోన్ట్ డిసర్వ్ టు సీ దట్ సీన్?' (నువ్వు ఆ సీను చూడటానికి అర్హురాలివి కాదు')అని గట్టిగా అన్నాడు. సరస 'నా ఇష్టం నాదీ, నువ్వెవడివి ఆపటానికి? ' అని కోపంగా టీవీ ఆన్ చేయబోయింది. 'నీ మొగుడిని' అన్నాడు కోపంగా కామేశం. 'మొగుడివా? ఎప్పుడు తాళి కట్టావుట' అని పకపకా నవ్వటము మొదలుపెట్టింది సరస.' కామేశం విపరీతమైన కోపంతో సరస జుట్టుపట్టుకొని 'పక్క మీద పడుకోటానికి సిద్ధం కానీ తాళి కట్టిచ్చుకోవు కదా!' అంటూ ఒక్క గుంజు గుంజాడు. 'అమ్మా' అని సరస బాధగా అన్నప్పుడు అతని సంస్కారము మేలుకొని 'సారీ! సరసా! అని నిర్ఘాంతపోయి చూస్తున్న జానవితో 'ఆంటీ ! మీరైనా నన్ను అర్ధము చేసుకోండి, 'అని పైకి వెళ్ళిపోయాడు. సరస కూర్చుని ఏడవటము మొదలు పెట్టింది.

జానవికి పైన బెడ్డురూములో నున్న దిళ్ళు, వాటి పైనున్న 'సరసకామేశం' అన్నఅక్షరాలు; దాని పక్కన వేసిన నంబర్లు గుర్తుకు వచ్చాయి. జుగుప్సతో, అసహ్యంతో 'ఎంత దిగజారి పోయారు యువత. వ్యక్తిత్వపు స్వాతంత్ర్యములో కనులు మూసుకొనిపోయాయి. ఆ ముసుగులో సంప్రదాయములు, సంస్కారములు తమకు కావలసినట్లు మలచుకుంటున్నారు. చూసినదే నిజము, విన్నదే నిజము, మాట్లాడినదే నిజమని నమ్మి అంతరాలు అనంతమని అనుకోలేక పోతున్నారు. పెళ్ళి చేసుకోవటము తప్పు పక్క పంచుకోవటము ఒప్పు. తల్లి అవటము ఒప్పు తండ్రి ఎవరో పిల్లలకు చెప్పటము తప్పు. తనయులకు తండ్రి ఒప్పు. తల్లి తప్పు. మగపిల్లలకు మంచం పంచుకోటానికి అతివలు కావాలి కానీ ఆలి అక్కరలేదు. పెళ్ళి, పిల్లా, పీచు బంధమెందుకు? అన్న యువత మరింత ముందుకు పోతోంది. సత్యము, ధర్మము, నీతి, నిజాయితీ అన్ని మట్టి కొట్టుకొని పోతున్నాయి. ఎందువలన? వ్యక్తి స్వాతంత్ర్యము , తన చుట్టూ ఉన్న పరిస్థితులు, అనుభవములు, చదువు నేర్పిన ఆలోచనావిధము విపరీత పరిస్థితులకు దారితీస్తున్నాయా?

సంఘము, జాతి, మతము అన్నవి ఇదివరకు కొంత కట్టడి చేసినా, అవి కొంత స్వార్ధపు కుత్సితాలతో బందీలను చేస్తూంటే, వానిని భరించలేక కట్టు తెంపేసుకున్నారు చాలా మంది. దాని పర్యావసానమే అహంకారపు వ్యక్తిస్వాతంత్రము. అది కట్టుతెగిన గాలిపటాల్లా ఎగురుతోంది. ఆంబోతు అంటే సరిపోతుందేమో! అనుకొని 'ఛ! తను అలా అనకూడదు 'అని అనుకుంది జానవి. అప్పటికే సరస తేరుకొని కళ్ళు మూసుకొని పడుకుంది.

ఇంతలో ఫోను మోగింది. సరస ఫోను తీసుకొని, ఏదో విని 'తప్పకుండా రా. రైట్ టైమ్' విప్పారిన మొఖంతో అన్నది. ఇంతలో కామేశం భుజం మీద ఓ పెద్ద బాగ్ తో కిందకు వచ్చాడు. సరస ఏమీ జరగనట్టు సంతోషంతో అతని చేతులూపుతూ 'శ్రీముఖి వస్తోంది కామేశం. కూర్చో!' అని అతన్ని సోఫాలో కి తోసుకుంటూ వెళ్ళి అతన్ని కూర్చో బెట్టింది. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. జానవి చప్పున 'నేను తలుపు తీస్తాను.' అని అక్కడనుంచి వెళ్ళిపోయింది.

శ్రీముఖి, జానవి లోపలికి వచ్చేటప్పటికి సోఫా చేయి పై కూర్చున్న సరస గుండెల మీద కామేశం తల పెట్టుకొని ఉన్నాడు. సరసకామేశంలు ఇద్దరూ తన్మయత్వంలో ఉన్నారు. జానవి వారిని చూడగానే వచ్చిరానీ దగ్గు దగ్గింది. ఏమీ జరగనట్లు శ్రీముఖిని ఆహ్వానించారు.

కాసేపు అవి ఇవి మాట్లాడుకున్నాక 'శ్రీముఖి! కామేశం నన్ను విడిచి వెళ్లిపోతానంటున్నాడు' అని ఒక్కసారి బావురుమని ఏడ్చింది అంతవరకు గంభీరంగ ఉన్న సరస. కాసేపు ఏడవనిచ్చాక శ్రీముఖి ఇలా అంది. ' అవును. సరసా. ఏ మొగాడైనా అలాగే చేస్తాడేమో. నీ మీద ప్రేమ తగ్గి కాదు. అతను కావాలనుకున్న 'బంధం' నువ్వు ఇవ్వటం లేదు.' అని అంటుండగా 'అంటే పెళ్ళి చేసుకోమనేగా నువ్వు చెప్పేది. ఇప్పుడే పెళ్ళవకుండానే నామీద పెత్తనంచేస్తాడు. ఈ పెళ్ళైన వాళ్ళ తంతు చూస్తున్నాగా! మళ్ళీ ఆ ఊబిలోకి దిగమంటావెందుకు.? భార్యగా ఉండటము నాకు ఇష్టము లేదు.' అని ఆవేశంగా అంది సరస. జానవి కల్పించుకొని 'ఎప్పుడూ అదే మాట' అని కోపంగా అంది.

శ్రీముఖి సరసతో 'నిజమే సరసా. బంధము అంటేనే తాడుతోనో, గొలుసులతోనే కట్టటము. రెంటిని కానీ అంతకంటే ఎక్కవని కానీ కడతాము. ఎందుకంటే అవి ఒకదానినుండి ఒకటి విడిపోకుండా ఉండడానికే. బంధము పరిమితిని, పరిధిని ఏర్పరిస్తుంది. ఇద్దరు మనుషులను, అదే ఆడ, మగాని పెళ్ళితో సూత్రంతో బంధిస్తారు. అందులో కర్తవ్యము, బాధ్యత, విధులే కాక సంసార వృద్ధి, పోషణలతో పాటు రక్షణ ఉంటుంది. సంసారంలో భార్యభర్తలే కాక పిల్లలు, ఆ బంధంలో నుండి ఒకరికొకరు ప్రేమపాశాలతో కట్టేసుకుంటూ, చేదోడుగా నుంటూ రక్షణ పొందుతారు. తెల్లవారి నుండి అనేక రకముల సమస్యల నుండి సలహా, సంప్రదింపులతో రక్షణ పొందుతారు. భాధ్యత, కర్తవ్యము స్వీకరిస్తారు. ఆ తాడే నాది, నా వారు, మనము అని అందరిలో వేరే అని ఓ ప్రత్యేకత కూడా ఏర్పరస్తుంది. ఈ తాడు, గొలుసు అన్న బంధము లేకపోతే 'ఎవరికి వారే యమునాతీరే' అవుతుంది. ఇపుడు కామేశం చేసే పని అదే అవుతుంది. 'అని కొంచెం సేపు ఆగింది మళ్ళీ' పెద్ద, చిన్న; బలవంతులు, బలములేనివారు, తెలివి గలవారు, తెలివి తక్కువ వారు అని అనేక రకముల ద్వంద్వములతో ఉంటుంది ఈ బంధము. సరసా! నీపై భర్తనే పేరుతో అజమాయిషీ చేస్తారంటున్నవు కానీ ఇన్నాళ్ళు పెళ్ళి అక్కరలేదని నువ్వెంత అజమాయిషీ చేస్తున్నావో ఆలోచించావా? అని శ్రీముఖి సరస వంక సూటిగా చూసింది. ఆ ప్రశ్నకు సరస కళ్ళు కిందకు దించేసుకుంది. జానవి, కామేశం ముఖా ముఖాలు చూసుకున్నారు.

ఒక్కక్షణం తర్వాత కామేశం హాయిగా నవ్వుతూ , 'అదా నీ భయం సరసా. ఆఫీసులో నీ బాసు కూడా పెత్తనం చెలాయిస్తాడు. స్థలము, పరిస్థితులు, బాధ్యత వలన అలా ప్రవర్తించాలసి వస్తుందని నువ్వెలా మర్చిపోయావు. నీకు నచ్చకపోతె అక్కడనుంచి పారిపోతావు. ఆడ,మగ స్వభావము వేరు కనుక కొంచెం ఘర్షణ పడతారు. పెళ్ళి అన్న బంధంలో ఉంటారు కనుక పారిపోరు. ప్రేమ అన్న పాశం కూడా కట్టిపడేయచ్చు. స్వార్ధంతో నున్న స్వభావాలు కలవటము కష్టము. ఆ బంధాలు విడిపోవచ్చు' అన్నాడు. ఇంకా సరస తల నిమురుతూ గోముగా 'నువ్వు ఆలోచించుకో' అన్నాడు.

సరస అతన్ని అల్లుకొని పోతూ ముద్దుగా 'పెళ్ళికి కొంచెం టైము కావాలి' అని సిగ్గుగా కళ్ళుమూసుకుంది. జానవి 'కాఫీ కలుపుకొస్తాను' అని 'ఇప్పటి పిల్లలకు సిగ్గెగ్గులు లేవు. ఎప్పుడు ఒకళ్ళొకళ్ళు అంటిపెట్టుకుంటారు 'అని మనసులో అనుకుంది. శ్రీముఖి జానవిని అనుసరించింది. కామేశం తమకంగా తన పెదవులతో ఆపేశాడు సరస చెప్పబోతున్న 'శ్రీముఖి మాటలు....

*********

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS Travel Services Representative

# Shanthi Travel, Inc.

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

**SATYAM SRIKONDA, PRESIDENT**

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time